నవతెలంగాణ

వరంగల్

1

సోమవారం డిసెంబర్ 23, 2024

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

ఏసీపీ నందిరామ్‌నాయక్



నవతెలంగాణ-వరంగల్

రౌడీషీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలనీ ఏసిపి నందిరామ్‌నాయక్ అన్నారు. ఆదివారం వరంగల్ డివిజన్ మట్టేవాడ, ఇంతేజర్ గంజ్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని 49మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్స్ అందరూ సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం గాని, భూ కబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడవద్దని అన్నారు. వచ్చే నూతన సంవత్సర వేడుకలలో కూడా ఎలాంటి గొడవలు కానీ, రోడ్లపై వేడుకల పేరుతో సామాన్య ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు అని రౌడీషీటర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఇంతేజార్‌గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్సైలు విటల్, నవీన్ కుమార్, సందీప్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



అమిత్‌షా రాజీనామా చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన పదవీకి తక్షణమే రాజీనామా చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న క్రమంలో హెూం మంత్రి అమిత్ షా పదేపదే అంబేద్కర్ పేరును ఉచ్చరించడం ఫ్యాషన్ అయిందని, అంబేద్కర్ పేరును కాదు దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వస్తుందని స్వర్గానికి పోతారని వ్యంగస్త్రాలతో మాట్లాడడాన్ని ఖండించారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చి దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కొత్త రాజ్యాంగాన్ని సష్టించాలన్న సంకూచిత బుద్ధితో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణిపాక ఓదెలు, స్వప్న, రత్నం, రఘుపతి, శ్యామ్,రతన్ గౌడ్, రాఘవ రెడ్డి, యాదగిరి, మహబూబ్, మురళి, రాజ్‌కుమార్, కిరణ్, పద్మ, పెంటయ్య, లావణ్య, మాధవి పాల్గొన్నారు.

వినియోగదారుల జాతీయ సదస్సుకు శ్రవణ్‌కి ఆహ్వానం

నవతెలంగాణ-నెక్కొండ



వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం, ప్రజా పంపిణీ విభాగం వినియోగదారుల వ్యవహారాలు ఆధ్వర్యంలో ఈనెల 24న న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ వినియోగదారుల సదస్సులో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్‌కు ఆహ్వానం అందింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు 2024 వేడుక ల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందినట్లు శ్రవణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి సమావేశానికి హాజరు కావాల్సిందిగా తనకు తొలిసారి ఆహ్వానం లభించడం సంతోషంగా ఉందని సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్ తెలిపారు.



సర్వాపురం యువ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-నర్సంపేట

యువ యూత్ సర్వాపురం ఆధ్వర్యంలో మునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్-2025 సీజన్ పోస్టర్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి ఆవిష్కరణ చేశారు. క్రికెట్ పోటీలకు గ్రౌండ్, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశామని వివిధ ప్రాంతాలకు చెందిన క్రిడాకారులు ఈ నెల 31 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్రీడల మేనేజ్మెంట్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, న్యాయవాది పుట్టపాక రవి, దబ్బాక నర్సింహారెడ్డి, మునిగాల రాజురెడ్డి, నర్ర రాజు, బండ రాజు, రాపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని జాగతి విద్యాలయంలో 1994-2004వరకు చదువుకున్న విద్యార్థులు కలిసి బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గాదగొని రాజు, ఈగ అచ్యుత్, శంకేషి రంజిత్, కార్తీక్, నీరటి శివకుమార్, అల్లి సతీష్, సిద్దు, చిరంజీవి, మరాటి రాజు, నాంపల్లి సందీప్, వాకిటి అశోక్, ఆకారపు రాజు, గొట్టె స్వప్న, కందగట్ల స్వప్న, శివరాణి, సునీత మమత, సరిత తదితరులు పాల్గొన్నారు.



న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ప్రణస్వీ న్యూట్రిషన్ సెంటర్‌ను మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మానవ శరీరానికి పోషకహారాలు సరిగా అందక దీర్ఘకలీక వ్యాధులకు గురివుతున్నారు. హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా శరీరానికి కావాల్సిన సరైన పోషకాలు అంది సంపూర్ణమైన ఆరోగ్యాన్ని క్రమంగా సాధించవచ్చు అని తెలియ చేసారు. కంపెనీ తరుపున నాగసాని రఘునాథం మాట్లాడారు. కార్యక్రమలో క్లబ్ ఇంచార్జ్ అడ్డగట్ల శారదారఘుపతి, మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం రజితసాంబయ్య, ఎలుగోయ లింగయ్య, జగన్నాథం, మొగిలయ్య, రౌతు నర్సయ్య, దానం స్వామి, జున్న రాజమల్లు, పెంతల ప్రతాప్, కావటి రాజు, జక్క. వీరస్వామి, దుండి సుధాకర్, గోపతి రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వివేకనంద కాలనీలో అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ వివేకానంద కాలనీలో నవచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్పపడిపూజ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో నవచైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ పిలుపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం వరంగల్ నగరంలో యుటీఎఫ్ నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమేశ్వర్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాదరావు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29, 30వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలలో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యారంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిలతో పాటు ప్రొఫెసర్ కె నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, అయిషీ గోష్ సుద్దాల అశోక్ తేజ తదితరులు హాజరవుతున్నందున జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, దేవి కోశాధికారి ఎస్ఎ రావుఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, పాక శ్రీనివాస్, రవీందర్, విజయ్, కుమారస్వామి, రేణుక, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నర్సంపేట

విజ్‌డమ్ హైస్కూల్ లో గణిత మాంత్రికుడు శ్రీనివాస రామాజన్ జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్ర పటానికి పూలమాల వేశారు. గణిత ఒలంపియాడ్ పరీక్ష, క్విజ్ పోటీలలో విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అతి పిన్న వయస్సులోనే గణితంలో ఎన్నో ఆవిష్కరణలు చేశారన్నారు. ప్రపంచ గణిత శాస్త్రవేత్తలు ఆయన మేధా శక్తికి ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు శివరాజ్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే గణితంపై మక్కువ పెంచుకొని రాణించాలన్నారు. గణితం లేనిదే మనుగడ సాధించలేమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్, అకాడమికి అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, హారిక, వీరభద్రయ్య, ఉపాధ్యాయులు కుమారస్వామి, జాఫర్, సతీష్ కుమార్, సురేష్, చాంద్ పాషా, హరీష్, ఇనాయత్, భారతి, మానస, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో నేషనల్ మేథమిక్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత్ సాగర్ శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. గణిత శాస్త్రం ప్రాధన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, సతీష్ రెడ్డి, శైలజ, సుమిత్ర, జ్యోతి, శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ సమీపంలో ఉన్న ఐనవోలు ఎంజేపీ బాలుర పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గణిత ప్రదర్శనను నిర్వహించారు ఈ సందర్భంగా ఎంజేపీ ఐనవోలు బాలుర ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ శ్రీనివాస రామానుజంను ప్రతీ ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవడమే గాక భవిష్యత్తులో మంచి విద్యావేత్తలుగా మారి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీ సదావేను, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్‌ను అభినందించారు అనంతరం విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137 జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి రామాంజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రీనివాస రామానుజన్ సేవలను కొనియాడారు. విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జి కర్నాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి, టీచర్స్ శ్రీధర్ రాజ్ , కల్యాణి పాల్గొన్నారు.

సమాజంలో గౌరవం.. విద్యతోనే సాధ్యం

-ఆత్మీయ సమ్మేళనంలో ప్రిన్సిపల్ గట్ల సురేందర్



నవతెలంగాణ-ఖానాపురం

జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడి సమాజంలో గౌరవంగా జీవించాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ గ్రామంలోని సైనిక్ స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన 2005-07 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. సైనిక్ పాఠశాలలో విద్యను పూర్తి చేసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించి, గొప్ప స్థానంలో స్థిరపడిన విద్యార్థులను వారు అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు సైనిక్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షను, ఉపాధ్యాయుల కృషిని అర్థం చేసుకొని విద్యార్థులు వారికి సహకరించాలని కోరారు. తద్వారా జీవితమనే ప్రయాణంలో బాధ్యతాయుతంగా ఉంటారని తెలిపారు. బాధ్యతలు తెలిసిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేస్తారని పేర్కొన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాలలో, తండా గ్రామాలలో నివసిస్తున్న వారికి సైనిక్ పాఠశాల ఎన్నో పాఠాలను నేర్పించి ఉన్నత స్థానంలో నిలబెట్టిందని భావోద్వేగాన్ని వెలిబుచ్చారు. విద్యార్థులు తాత్కాలిక ఆనందాలకు ఆకర్షితులై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడిచి ఉన్నత స్థానంలో చేరుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులలో ఏసీబీ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమ్మయ్య, రేలారే రేలా ఫేమ్ కిరణ్, పూర్వ ఓటాయి గ్రామ సర్పంచ్, ప్రస్తుత ఉపాధ్యాయులు రమేష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, కానిస్టేబుల్ గా, ఉపాధ్యాయులుగా ఇతర రంగాల్లో స్థిరపడిన సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దేహదారుఢ్యం, మానసిక వికాసానికి క్రీడలు అవసరం



నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థుల దేహదారుఢ్యం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఎంఈవో సారయ్య అన్నారు. ఆదివారం విజ్‌డమ్ హైస్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ అధ్యక్షతన నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంఈవో సారయ్య మాట్లాడారు. ప్రతి పాఠశాలలో క్రీడలను విధిగా నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే తమ రంగాల్లో నైపుణ్యతను సాధించగలుగుతారన్నారు. గౌరవ అతిథిగా ఎస్ఐ రోహిత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ప్రతిభను కనపర్చాలన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. క్రీడలు, వ్యాయమం, మెడిటేషన్ ప్రతి రోజు చేయడం వల్ల ఆరోగ్యవంతగా ఉంటారని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని మాతృభూమి చారిటేబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఏ.మోహన్‌రావు అన్నారు.ఈ వేడుకల్లో విద్యార్థులు పలు క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, పీఈటీ ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, పృధ్వీ, భద్రయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వికలాంగులు బేడీలతో నిరసన

ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా శిశు సంక్షేమ శాఖలో ఏళ్ల తరబడి బందీ అయి ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖకు విముక్తి కల్పించి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో వికలాంగులు చేతులకు బేడీలు వేసుకుని ఇల్లంద గ్రామంలో విన్నూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గిద్దె రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏళ్ల తరబడి మహిళా శిశు సంక్షేమ శాఖలో బంది అయి ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ కు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం విముక్తి కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రూ.3000 కోట్ల నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా అధ్యక్షులు షరీఫ్, సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, సంఘం హన్మకొండ జిల్లా ఇంచార్జ్ గోగుల శేఖర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గడ్డం వెంకటస్వామికి ఘన నివాళులు

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జీ డబ్ల్యూ ఎంసీ ఉప కమిషనర్ ప్రసన్న రాణి, కలె క్టరేట్ ఏ.ఓ శ్రీకాంత్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారి న వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన రావుల సమ్మయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పర్వతగిరి సొసైటీ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మాజీ వార్డు సభ్యురాలు తుంగ ఈశ్వరమ్మ నాయకులు నరెడ్ల సూరయ్య వర్ధినేని సతీష్‌రావు, అజయ్ రావు, వంగ సాయికృష్ణ, రావుల రాజు, కరిమిల్ల సోమేశ్వరావు,నిరట్టి వెంకన్న ,నూనె చంద్రు తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

డిసి తండా మాజీ సర్పంచ్ ఆంగోతు రవి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పిటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు,సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు,కొండేటి మధుకర్, తూల్ల రవి,మల్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టేస్కాబ్ చైర్మన్ మార్నెని పరామర్శ

డిసి తండాకు చెందిన మాజీ సర్పంచ్ ఆంగోతు రవి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ పరామర్శలో ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

డిసి తండాలో మాజీ సర్పంచ్ అంగొతు రవి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ కన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలందర్ రెడ్డి, కౌన్సిలర్ తోటకూరి రాజమణి పట్టణ కేంద్రంలో ని తదితరులు పాల్గొన్నారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశమునకై 2025 -2026 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిసిఓ పి.అపర్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశంనకు తేదీ 23-2- 25 నాడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అన్ని జిల్లాల్లో ఎంపిక చేయబడిన కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో నమర్పించాలన్నారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని తేదీ 21 /12/ 2024 నుండి 1/2/ 2025 వరకు ఆన్లైన్లో రూ.లు100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొన వచ్చన్నారు.



సర్వే నిర్దేశత గడువులోగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నయీంనగర్

ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేస్తున్న సర్వేయర్లందరూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి ఆదేశించారు. ఆదివారం హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 61డివిజన్లో వడ్డేపల్లి కాలనీలోని సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా పరిధిలోని గ్రేటర్ వరంగల్‌లో 64 వేల ఇండ్ల అప్లికేషన్లు సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 161సర్వేయర్లను సర్వే కోసం నియమించినట్లు తెలిపారు. డివిజన్ వారీగా ప్రతి 500 మంది అప్లికేషన్లకు ఒక సర్వే చొప్పున నియమించి డిసెంబర్ 31లోగా సర్వే పూర్తి చేయాలని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4000 మాత్రమే సర్వే కంప్లీట్ అయ్యాయి. త్వరితగతిగా సర్వేను పూర్తి చేయాలని సర్వేయర్లను కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, దరఖాస్తుదారులు ఎవరైనా తమ పేర్లు లేవని అడిగితే మళ్లీ దరఖాస్తు తీసుకొని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్‌జీ, డబుల్ ఎంసీ వార్డు ఆఫీసర్ హరినాథ్, హౌసింగ్ డీఈ సిద్ధార్థనాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యం వైపు అడుగు వేయాలి

టెక్‌వేవ్ ఎంఎన్సీ కంపెనీ చైర్మన్ దామోదర్‌రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలని టెక్‌వేవ్ ఎంఎన్సీ కంపెనీ చైర్మన్ దామోదర్‌రావు అన్నారు. హనంకొండ భీమారంలోని ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడ్రోజులుగా జరుగుతున్న టెక్ క్వెస్ట్ 2024వేడుకలు ఆదివారం ముగిశాయి.ఇంజినీరింగ్ విద్యార్థినులు వేదికపై కొత్తకొత్త డిజైన్ దుస్తులతో మెరిశారు. ఫ్యాషన్ షో, నత్యాలతో హూర్రూతలూగించారు. ముగింపు వేడుకల్లో టెక్‌వేవ్ ఎంఎన్సీ కంపెనీ చైర్మన్ గుమ్మాడపు దామోదర్‌రావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రస్థానంలో నిలిచి మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో దూసుకు వెళ్లాలని సూచించారు. వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు మాట్లాడుతూ ఎస్వీఎస్ విద్యాసంస్థల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఏర్పరచుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ కళాశాల ఉపాధ్యక్షురాలు సువర్ణ, కార్యదర్శి అనూప్‌కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏకశిలా పార్కు వద్ద సమ్మె 17వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరంలో వరంగల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ధోనికెల శ్రీధర్‌గౌడ్ ఎండీ షఫీ ఆధ్వర్యంలో గత 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో వినూత్న రీతిలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు కే క్రాంతి కుమార్, రఘు శ్రీనివాస్ 700 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.



గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్


నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఆదివారం ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. సిఐ ఆర్ సంతోష్ కుమార్ కథనం ప్రకారం.. ఆత్మకూర్ ఇంచార్జి ఎస్సై కే అశోక్ పోలీస్ సిబ్బందితో అక్కంపేట ఏరియాలో గల సమ్మక్క-సారక్క ఆర్చ్ బీట్ రోడ్ వద్ద ఎదురుగా పెద్దాపూర్ వెళ్లే రోడ్డు వైపున వెళ్లే వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి ఆటో నడుపుకుంటూ వరంగల్ వైపు నుండి పెద్దాపూర్ వచ్చే రోడ్‌పై వెళ్తూ పోలీసుల్ని చూసి బండి ఆపకుండా వెనుకకు తిరిగి పారిపోవడానికి ప్రయత్నం చేశాడు. అప్రమత్తమైన పోలీసులు అనుమానంతో వెంబడించి ఆటోని పట్టుకొని విచారించగా తన వద్ద ఆటోలో బ్యాగ్‌లో గంజాయి ఉన్నదని తెలిపాడు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గొర్రె వంశీకష్ణ(20) అని తెలిపాడు.10 నెలల క్రితం నుండి వరంగల్ లోని స్నేహితుల ద్వారా గంజాయి తాగడం అలవాటు అయి, ఎప్పుడు కావాలన్న వరంగల్లోని వారి మిత్రులకు అమ్మేవాడని తెలిపాడు. స్వాధీన పరుచుకున్న గంజాయి 1100గ్రాములు ఉందని, దాని విలువ రూ.27,500/ ఉంటుందని సీఐ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, గ్రామ కారోబార్‌లో సమక్షంలో పంచనామా చేసి ఆటోను, సేల్ ఫోన్ సీజ్ చేసి వంశీకృష్ణపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్సై అశోక్‌ను పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

అమెరికాలో మాధన్నపేట యువకుడు అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-కమలాపూర్

అమెరికాలో మాధన్నపేట యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన బండి లలిత-రాజయ్య రెండో కుమారుడు వంశీ బీటెక్ చదివిన అనంతరం ఉన్నత చదువుల కోసం గత రెండేండ్ల క్రితం అమెరికాకు వెళ్లగా నేడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని తల్లి దండ్రులకు సమాచారం రావడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. కూలినాలీ చేసుకొని వ్యవసాయ



ఆధారిత కుటుంబమైన తమ కొడుకు ఉన్నత చదువులు చదివి సుఖ పెడతాడని ఆశ పడ్డామని, కానీ నేడు ఏం జరిగిందో తెలియని దుస్థితిలో తమ కొడుకు చనిపోయాడని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. వంశీ మృతికి గల కారణాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని విచారణ జరిపి మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కస్తూరిబా బాలికల గురుకులలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం హన్మకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ సత్యశారదదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మౌళిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న వార్డెన్, ఫిజికల్ టీచర్, ఏఎన్ఎంలను విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెనూ



ప్రకారంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడంలో పలు మెలకువలు తెలుపుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ప్రేమ కళ కూడా విచ్చేసి కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

హనుమకొండ జిల్లా విస్తతస్థాయి సమావేశం

నవతెలంగాణ-నయీంనగర్

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జి నాగయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజల సంపదను దోచిపెట్టి, అదానీ ఆస్తులను పెంచే పనిలో ప్రధాని మోడీ ఉన్నారని విమర్శించారు. పదిహేనేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోడీ అభివృద్ధి మాట పక్కన పెట్టి అదాని సేవలో మునిగిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.

పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాకు ఆ కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు. జమిలి ఎన్నికల వల్ల రాష్ట్రాలు ఉనికిని కోల్పోతాయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే జమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చారన్నారు. బిజెపి మొదటి నుండి ఆరెస్సెస్ కనుసన్నల్లో హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లో నింపే దాని కోసం పథకం ప్రకారం పని చేస్తున్నారని, అది అనేక సందర్భాలలో తేటతెల్లమైందన్నారు. ఇప్పుడు ఈ దేశానికి రాజ్యాంగం పనికి రాదనీ, అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మర్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించి అమలు చేయాలనే కుట్రలో భాగంగానే అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా, ఈ దేశ ప్రజలను అవమానించేలా పార్లమెంట్లో నిస్సిగ్గుగా మాట్లాడారని విమర్శియించారు. బీఆర్ అంబేద్కర్ ఆనాడే మనుస్మృతి వ్యతిరేకించి ఇది అమలు జరిగితే అణగారిన వర్గాల స్థితిగతులు మరింత దయనీయంగా మారుతాయని, ప్రజలను మేల్కొలపడం కోసం తానూ స్వయంగా మనుస్మృతిని తగులబెట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చి ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలలో అసంతృప్తి గూడుగట్టుకుంటుందన్నారు. అసెంబ్లీలో ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడమే తప్ప ప్రజాసమస్యలపై చర్చలు జరగడంలేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం)



ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తుందని అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి అమలు చేశారని, అందులో కూడా బస్సులు తగ్గించారని, దీంతో ప్రజలతో ఇబ్బంది పడుతున్నారని బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రైతు భరోసా, కౌలు రైతులకు 15 వేలు రూపాయలు, మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారని అది కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు పై సర్వే చేస్తామని చెప్తున్నారని ఆలస్యం చేస్తున్నారని తక్షణనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారని, మొదట 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారని సంవత్సరం అవుతున్న పూర్తి చేయలేదని, ఇంకా గత ప్రభుత్వ వైఫల్యాలని మాట్లాడుతున్నారని , అధికారం వచ్చిన తర్వాత అమలు చేయకుండా గత ప్రభుత్వ వైఫల్యం పై మాట్లాడటం కాలం గడపడం వలన ఉపయోగం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాటి అమలుకి పోనుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, జి.రాములు, తిరుపతి, ఎల్.దీప, కాడబోయిన లింగయ్య, డి. భానునాయక్, మండల కార్యదర్శులు, శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

రైతాంగానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

21వేల కోట్లతో రైతులకు రుణమాఫీ

భూ భారతి చట్టంతో రైతులకు మేలు

కాలేశ్వరం భగీరథ పేరుతో బీఆర్ఎస్ దోపిడీ

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపే రాష్ట్రవ్యాప్తంగా 21వేలతో రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేపట్టిందని, రైతాంగానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం ఏవో కే. గంగజమున అధ్యక్షతన జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం)లో భాగంగా 20మంది రైతులకు యాసంగి సీజన్‌లో 15 కిలోల వరి ధాన్యం విత్తనాల బస్తాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని విత్తన బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్‌తో రైతులకు పట్టాపాస్ పుస్తకాలు, రుణాలు రాక అవస్థలు పడ్డారని, అర్హులైన రైతులకు సంక్షేమ పథకాలు అందకుండా పోయాయని, వారి హక్కులను కాల రాస్తున్నారని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి పంట సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాపాస్ పుస్తకాలు, రైతు భరోసా, రైతు బీమా, పంట రుణాలు అందాలనే ఉద్దేశంతో సర్వే చేపట్టి భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో కలెక్టర్‌కు అధికారాలు ఉండేవని, ప్రస్తుతం ఆర్డీవో, తహసీల్దార్లకు భూభారతిలో సవరణకు అధికారులు ఇచ్చారని అన్నారు. భూమి దున్నే వారికే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి చివరి వరకు రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని అన్నారు. 7లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఎక్కడ నిలుపుదల చేయలేదని



పేర్కొన్నారు. రైతుల ముఖాల్లో సంతోషాలు, వెలుగులు చూడాలని సన్నధాన్యానికి 500బోనస్, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరుతో వేల కోట్లు దోపిడీ చేసిందని ఆరోపించారు. ఉగాది నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో 19 మందికి 4లక్షల 98 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు నిమ్స్‌లో వైద్య చికిత్స కోసం ఎల్వోసి అందజేస్తామని భరోసా ఇచ్చారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శాయంపేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బాసాని కైలాసం ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే జీఎస్సార్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందకట్ల రవి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, నాయకులు చిందం రవి, రమేష్, కష్ణమూర్తి, దేవేందర్, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించక పోవడం దుర్మార్గం

ప్రాణాలు పోయినా

పశ్చాత్తాపం లేకుండా మాట్లాడున్న అల్లు అర్జున్

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పుష్ప సినిమాకు వెళ్లి చనిపోయిన బాధిత కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గమని, ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్న అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కానీ, నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడందుర్మార్గమన్నారు. కనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరికి కూడా వెళ్లలేదని, నపరిహారం అయినా చెల్లించకపోవడం దారుణమన్నారు. మానవత్వం లేని ఇలాంటి వాళ్లను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యూ కట్టారు గానీ, ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని పరామర్శించారా అని తీవ్రంగా విమర్శించారు. మనిషి ప్రాణం పోయినా



లెక్కలేదా, ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్టు ప్రతిపక్షాలు మాట్లాడుతుండడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా జీఎస్టీ పెంచుతుంటే దానిపై బండి సంజయ్ మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేద వారికి అందుతుందన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజుల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, రహీమున్నీసా బేగం, కట్ల రఘుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ చేతులు ఎత్తేసింది

బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు లేవు

కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ వచ్చింది

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకే సమాధానాలు లేవు,వారికి కేసీఆర్ కావాలా ఏడాది కాలంలోనే కాంగ్రెస్ చేతులు ఎత్తేసింది. కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల హదయపూర్వక సమావేశంలో మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ చేతులు ఎత్తేసి, నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెట్టివేస్తోందని విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు నేడు ప్రతికల్లో ప్రముఖంగా వచ్చాయని, అప్పుల కుప్పలు అని హెడ్డింగ్‌లు వచ్చాయి, మరి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం తరువాత విజయోత్సవాలు చేసుకున్నారు, ఇప్పుడే రాష్ట్ర ఆర్థిక స్థితి గుర్తుకు వచ్చిందా 29రాష్ట్రాలలో



మెరుగైన ఆదాయం మన రాష్ట్రానిదే, రాష్ట్ర సంపదకు అప్పుకు ఎంత తేడా ఉందొ అసలు తెలుసా మీకు అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆదాయం పెరిగింది, సంపద సైతం 10ఏండ్లలో మూడు రెట్లు పెరిగింది, తలసరి ఆదాయం సైతం మూడు రెట్లు పెరిగింది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు అప్పులు ఉన్నాయి. దేశానికి సైతం ఆదాయంతో సమానమైన అప్పు ఉంది. ఇటీవల నూతన ఎమ్మెల్యే శిక్షణ ఇచ్చారు. కానీ వారు మాట్లాడే విధానం ఇదేనా, వ్యవహరించిన తీరు చిత్రంగా ఉందని పొన్నాల ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు డివిజన్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



హౌసింగ్ సొసైటీలకు సభ్యత్వం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీకి తెలంగాణ సహకార యూనియన్‌లో సభ్యత్వం కల్పించాలని కోరుతూ ఆదివారం గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ తెలంగాణ సహకార యూనియన్ చైర్మెన్ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ సుందరయ్య కేంద్రంలో జరిగిన తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొన్నారు.



శ్రీనివాస రామానుజన్ జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ శాయంపేటలో మహిళా చైతన్యమూర్తి శ్రీలతరెడ్డి, ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రచలి పరిస్థితులలో సంచార జాతి గిరిజన మహిళలు, వారి కుటుంబాలు పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారికి సాయం అందజేశారు. కార్యక్రమంలో బచ్చు సదానందం, సంచార జాతి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై ఆత్మకూరు సీఐ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మండలంలోని నీరు కుళ్ళ గ్రామానికి చెందిన లొల్లాటి బాబురావు ఈనెల 15న నీరుకుళ్ల నుండి వరంగల్‌కు కూరగాయలు, ఇంట్లో సామాను నిమిత్తం ఎక్సెల్ బండిపై అగ్రంపహాడ్ మీదుగా వరంగల్ వెళ్లే క్రమంలో అగ్రంపాడు కోళ్ల ఫారాల దగ్గర్లోని కల్వర్టు వద్ద అతివేగంగా నిర్లక్ష్యంగా వస్తున్న టాటా ఏసీ వాహనం బాబురావు ఎక్సెల్ బండిని ఢీ కొనగా బాబురావు కాలు విరిగింది. కుడి కాలుకు గాయమైంది. అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా టాటా ఏసీ వాహనం నడిపి తన తండ్రికి ప్రమాదానికి కారణమైన ఎస్సార్ నగర్ కాశీబుగ్గ వరంగల్‌కు చెందిన ఎండి అహ్మద్ పాషాపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బాబురావు కుమారుడు లొల్లాటి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు.

రియల్ ఎస్టేట్ బిల్డర్లపై చర్యలు తీసుకోవాలి

బాధితుడు చందనాల రమేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తనకు సంబంధించిన పట్టా భూమి నుంచి అక్రమంగా దారి వేసే ప్రయత్నం చేస్తున్న రియల్ ఎస్టేట్ బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని బాధితుడు చందనాల రమేష్ కోరారు. హనుమకొండ ప్రకాష్‌రెడ్డిపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రకాష్‌రెడ్డిపేట మైత్రినగర్ కాలనీలో సర్వే నెంబర్ 567డిలోని పట్టా భూమిలో రూ.2లక్షల రూపాయలతో తాను 20 రోజుల క్రితం 125ఫీట్ల పొడవైనా హద్దు ఏర్పాటు చేసుకున్నానని,ఈ నెల 18 న తన భూమి వద్దకు వెళ్లి చూడగా హద్దును పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు.అక్రమంగా ధ్వంసం చేసి కూల్చిన దుండుగులపై చర్యలు తీసుకోవాలని కోరారు. హద్దును ధ్వంసం చేసిన బిల్డర్స్ మహిపాల్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి మరి కొందరిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తన భూమిలో నుంచే వారి ఇండ్లకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వెంటనే పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆలయ పనర్నిర్మాణానికి కృషి చేస్తా


నవతెలంగాణ-దామెర

మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం పున:నిర్మాణం, మరమ్మత్తులకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో పునర్ నిర్మాణ పూజలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, శక్తికేంద్ర ఇన్చార్జి మందాటి శ్రీకాంత్‌ముదిరాజ్, బూత్ అధ్యక్షులు, రోహిత్, శ్రీకాంత్, మాందాటి ప్రశాంత్, అనిల్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, జక్కుల కుమార్‌యాదవ్, రవి యాదవ్, ఇండ్ల రాజు, మదాసు కీర్తి, పాల్గొన్నారు.

సీపీఐ 99వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఎలుకతుర్తి

సీపీఐ వారోత్సవాలు మండల కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26 సిపిఐ పార్టీ, కాన్పూర్‌లో పుట్టి 2025 డిసెంబర్ 26కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే, సందర్భంలో ప్రజలకు పోరాటాల ద్వారా, లక్షలాది ఎకరాల సాగుభూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌పై అనుచిత



వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే కేంద్రమంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామర వెంకటరమణ, మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, సుర మొగిలి, మరి పెల్లి తిరుమల, వేముల కుమారస్వామి, గడ్డం రాజనర్సు, పోచయ్య, కొండ చరణ్, పెండ్యాల బన్నీ, పెండ్యాల అర్జున్, కళ్యాణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

సోమవారం డిసెంబర్ 23, 2024

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఆదివారం మంథని గ్రామానికి చెందిన ఐ కేర్ వ్యవస్థాపకులు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ బుద్దార్థి సతీష్ కుమార్, రంజిత్ పటేల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మద్దులపల్లి, కుంట్లం, పలుగుల గ్రామాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని, ఉచిత రవాణా, భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి రాజేందర్, అంగన్‌వాడీ టీచర్లు తిరుపతమ్మ మాజీ సర్పంచ్ బాపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాకేష్, పూతల శ్యామ్, మచ్చ రాజేష్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాడివారి మల్లికార్జున బోనాల జాతర ప్రారంభం



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం తెనుగువాడలో ఆదివారం, సోమవారం జరిగే జాడి వారి మల్లికార్జున స్వామి బోనాల జాతర ప్రారంభమైంది. ఆదివారం ఉత్సవ విగ్రహాలతో గోదావరి స్థానానికి వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించారు. అనంతరం దేవాలయంలో ఉత్సా విగ్రహ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. నేడు సోమవారం జరిగే బోనాల జాతరకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



రాష్ట్రస్థాయిలో రాణించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నియోజకవర్గ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీ లోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి రఘు ఆధ్వర్యంలో వారం రోజుల నుండి నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవం చేపట్టారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గతంలో క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపని వారు సైతం సీఎం రేవంత్‌రెడ్డి క్రీడారంగానికి ఇస్తున్న ప్రోత్సహం వల్ల అసక్తి చూపుతున్నారన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ వెసులు బాటు ఉంటుందని, తద్వారా ప్రభుత్వ కొలువులు పొందవచ్చన్నారు. జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, సిఐ నరేష్ కుమార్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కలపల్లి రాజు, వైస్ ప్రెసిడెంట్ సేవానాయక్, అథ్లెటిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జాగరి అజయ్, బాల్ బ్యాడ్మింటన్ మరియు హ్యాండ్ బాల్ జిల్లా సెక్రెటరీ కన్నబోయిన కుమారస్వామి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎస్ రమేష్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు రాజయ్య, జైపాల్, సాంబమూర్తి, ప్రసాద్ పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి సీనియర్ జర్నలిస్ట్ రాచర్ల ప్రభాకర్‌కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ అనారోగ్యానికి గురై మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆయన సంవత్సరీకం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జర్నలిస్టుగా ప్రభాకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సమాజంలో అన్ని కోణాల్లో అనేక వార్తలు రాసి కీర్తి గడించారని ఆయన కొనియాడారు. తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఎడ్ల సంతోష్, తడుక సుధాకర్, దొమ్మటి రవీందర్, తిక్క ప్రవీణ్, సుధాకర్, శేఖర్ నాని, పుల్ల సృజన్ దేవేందర్, చంద్రమౌళి, రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు హాజరై టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్‌రావు, కాంగ్రెస్ నాయకులు తోట గట్టయ్య, కోశాధికారి శాస్త్రుల కిరణ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పిడి రాజయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

సీఎం కప్- 2024 ముగింపు ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పిడి గుండెల్లి రాజయ్యకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. సీఎం కప్ 2024 క్రీడా పోటీలు ఈనెల 16 నుంచి 22 వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగాయి. ముగింపు ఉత్సవాలలో భాగంగా ఫిజికల్ డైరెక్టర్ రాజయ్యను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభావంతో సమాజ సేవ విద్యార్థులను తీర్చేందుకు రాజయ్య చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ఇచ్చి సత్కరించడం నియోజకవర్గానికి గర్వకారణమని కొనియాడారు. జిల్లా విద్యాధికారి రాజేందర్, సిఐ ప్రకాష్, డివైఎస్ఓ రఘు, వివిధ అసోసియేషన్ల ప్రధాన బాధ్యులు ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెంకటస్వామి గొప్ప రాజకీయవేత్త

జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి గొప్ప రాజకీయ వేత్తని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటస్వామి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం "స్టేట్ ఫంక్షన్"గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వెంకటస్వామి విశేష కృషి చేశారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలు, శ్రామిక వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. వెంకటస్వామి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్... వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ టేకుమట్ల

టేకుమట్ల మండలంలో ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం అంతడపుల గ్రామానికి చెందిన పెనుకుల కుమారస్వామి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడగా భూపాలపల్లి కోర్ట్ మెజిస్ట్రేట్ రెండు రోజుల రిమాండ్ ఉంచి పరకాల సబ్ జైలుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు. కాగా మండలంలోని వాహనదారుల అందరికీ మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరికలు జారీ చేశారు. తాగి వాహనం నడిపితే నష్టపోవాల్సి వస్తుందని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కేంద్రంలో మోడీది రాక్షస పాలన

విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

ఆరు గ్యారెంటీల అమలు పై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలో మోడీది రాక్షస పాలన అని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తుందని, ఆరు గ్యారెంటీల అమలుతోపాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌పై పార్లమెంటులో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుడిని స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని అమిత్ షా మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదన్నారు. అంబేద్కర్ నామాన్ని జపిస్తే రాజకీయ, సామాజిక, ఆత్మ గౌరవంతో కూడిన జీవితం మాత్రం తప్పక లభిస్తుందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు పరిచి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే, అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని మండిపడ్డారు. అమిత్ షా వెంటనే ఆయన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని నియోజకవర్గంలో శాయంపేట, మొగుళ్లపల్లి మండలాలకు అం బులెన్స్ ఇవ్వని పరిస్థితుల్లో పాలన కొనసాగించారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగానే రెండు అంబులెన్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో ఆయుష్ ఆసుపత్రికి బిల్డింగ్ ఉన్నప్పటికీ ఉద్యోగులను నియమించలేదని విమర్శించారు. భూపాలపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచడం జరిగిందని, ప్రభుత్వ వైద్య కాలేజీలో పలు విభాగాల్లో 36 వైద్య, మరో 40 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 203 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో రూ.3కోట్లతో సిటీస్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తూ రైతు సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ప్రజలకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చల్లూరి మధు, గణపురం మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, కాంగ్రెస్ పట్టణ అధికార ప్రతినిధి పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, చల్ల రేణుక, రూరల్ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు తోట రంజిత్, మహేందర్, కడారి మాలతి, కోమల, పుష్ప, కమల, పద్మ లతోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి, గణపురం, చిట్యాల , టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 183 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.53 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిల వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికం గా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్‌రెడ్డి దరఖాస్తు చేసు కున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్న ట్లు తెలిపారు.

లక్నవరానికి పోటెత్తిన పర్యాటకులు

- సెలవు రోజుల్లో ఆహ్లాదభరితంగా...
- ధరలతో హడలిపోతున్న వైనం





నవతెలంగాణ-గోవిందరావుపేట

సెలవు దినం కావడంతో ఆదివారం లక్నవరం పర్యాటక కేంద్రంకు పర్యాటకులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా ఖమ్మం హైదరాబాదు కరీంనగర్ తదితర జిల్లాల నుండి పర్యాటకులు పాఠశాల విద్యార్థులు బస్సులలో కార్లలో ఇతర వాహనాలలో విపరీతంగా తరలివచ్చా రు. బోటు షికారు చేసేందుకు పర్యాటకులు సైతం క్యూలైన్లను నిలబడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణ బోటూ కూడా పర్యాటకులతో కళకళలాడిం ది. పర్యాటక కేంద్రంలో వేలాడే వంతెన మరియు సా ధారణ బోటు తప్ప సామాన్యులకు ఏది అందుబా టులో లేదని సగటు సామాన్య పర్యాటకులు అభి ప్రాయపడుతున్నారు. ఒక్కొక్కరికి 50 రూపాయల సాధారణ బోటు తప్పితే ప్రతిదీ కూడా అధిక ధరలతో కూడుకొని ఉందని అంటున్నారు. రోప్ ట్రో ఒక్కొక్కరికి 19సెకండ్లకు 300 రూపాయలు అంటే సామాన్యులు ఎలా రోప్ ట్రోలో ప్రయాణిస్తారు. ఫెడె ల్ బోట్, హట్ బోట్లు 400 నుండి 600 వరకు తీసు కుంటున్నారు. గాలి బెలూన్‌లో పిల్లలు ఆడుకునేందు కు ఒక్కొక్కరికి 100 రూపాయలు పది నిమిషాలలో పూర్తవుతుంది. ఇలాంటి ధరలలో సామాన్యులు ఎలా పర్యాటక కేంద్రంలో గడుపుతారు. సామాన్య బోటు స్పీడ్ బోటు తప్ప మిగతావి అన్ని ప్రైవేటు నిర్వాహకుల చేతుల్లో ఉండడం అధిక ధరలు ఉండడం సామాన్య పర్యాటకులు పాల్గొనలేని పరిస్థితి నెల కొంది. కేవలం డబ్బులు ఉన్న వాళ్లకు వీఐపీలకు మా త్రమే పర్యాటక కేంద్రం ఉపయోగపడుతుందన్న భా వాన్ని సామాన్య పర్యాటకులు వ్యక్తం చేస్తున్నారు. భోజనం కూడా బయటతో పోలిస్తే మూడంతల ధర లు ఉండడంతో తిరుగు ప్రయాణంలో బుస్సాపూర్ చల్వాయి గ్రామాలలో ఉన్న ప్రైవేటు హెూటలను పర్యాటకులు ఆశ్రయిస్తున్నారు. స్పీడ్ బోట్లలో తిరగాలంటే అన్ని డబ్బులు చెల్లించలేమని డబ్బులు ఉన్నవాళ్ల ఎంజాయ్ చేస్తుంటే చూడడం తప్ప చేసేది ఏమీ లేదని అంటున్నారు. ఇంటి దగ్గర నుండి లక్నవరం పర్యాటక కేంద్రానికి చేరుకునే ఖర్చు కంటే ఒక్కొక్క ఈవెంట్లో అధిక ఖర్చు ఉండడం వల్ల ఈవెంట్లలో పాల్గొనలేని పరిస్థితులు తలెత్తుతున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచి సామాన్య ప్రజానీక సైతం సరదాగా గడిపే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్నందున ధరలు పెంచక తప్పదని ప్రైవేట్ ఈవెంట్ల నిర్వాహకులు పేర్కొంటున్నారు. అధికారులు నిర్వాహకుల మధ్య ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు చర్చలు జరిపి సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పర్యాటకులు కోరుకుంటున్నారు.



సైక్లింగ్ ర్యాలీ ప్రారంభం

- పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రవిచందర్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రాంగణం నుండి జిల్లా స్పోర్ట్స్ అధికారి తుల రవి ఆధ్వర్యంలో ఆదివారం సిఎం కప్ క్రీడల్లో భాగంగా సైక్లింగ్ ర్యాలీ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ హాజరై రవిచందర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా కేంద్రంలో సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ములుగు జిల్లాకుమంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సహాయ సహకారాలతో స్పోర్ట్స్ స్కూల్, క్రీడా మైదానం కొరకు భూమి కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా నాయకులు లక్కీ, జిల్లా అధికారులు, వివిధ క్రీడల కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పైడాకుల అశోక్



నవతెలంగాణ - ములుగు

డిసెంబర్ 22 నుండి 25 డిసెంబర్ వరకు హకీంపేట రాష్ట్ర స్పోర్ట్స్ హాస్టల్ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా లో జరగబోయే జూనియర్ బాలికల విభాగం రాష్ట్రస్థాయి పోటీలకు ములుగు జిల్లా నుండి పాల్గొంటున్న కబడ్డీ క్రీడాకారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పైడాకుల అశోక్ ఆదివారం టీ షర్ట్స్ అందిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఎల్లప్పుడూ అండగా ఉం టూ ఎటువంటి సహాయం కావాలన్నా వెంటనే స్పందించి సహాయం చేస్తున్న మంత్రి సీతక్కకి,పైడాకుల అశోక్‌కి జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపాక జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అధికారికంగా జి వెంకటస్వామి వర్ధంతి



నవతెలంగాణ - ములుగు

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభు త్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ సూపర్ఇండెంట్ తహసిల్దార్ క్యాడర్ శ్రీనివాస్ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి గారి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా క షి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతిని నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చిట్యాల ఎస్ఐ



నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చి ట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. ఆదివారం చిట్యాల మండలం కోసూరుపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగిందనే సమాచారం తెలియడంతో ఎస్సై జి.శ్రవణ్ కుమార్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడైన తల్లా మార్కండేయను చిట్యాల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించినట్లు పేర్కొన్నారు. గోర్లవీడు గ్రామానికి చెందిన మార్కండేయ ఓ వివాహ నిమిత్తం మండలంలోని రామచంద్రపురం గ్రామా నికి వచ్చి చిట్యాలకు వస్తున్న క్రమంలో యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో మార్కండేయకు తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఆయను ఆస్పత్రికి తరలించి మాన వత్వాన్ని చాటుకున్నారు. ఎస్ఐవెంట కానిస్టేబుల్ లాల్సింగ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడుతూ పాడుతూ ఇంగ్లీష్ నేర్చుకోవాలి

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ



నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ఆడుతూ పాడుతూ నేర్పించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ అన్నారు. ఆది వారం మండలంలోని నైన్పాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికల పాఠశాలలో ప్ర ధానోపాధ్యాయులు పాము కుంట్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఊర్మిళ పాల్గొని మాట్లాడారు. ఇంగ్లీష్ బలోపేతం చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఆన్లైన్‌లో ఇంగ్లీష్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహిం చిం దన్నారు. కృత్యాధార బోధన ద్వారా నైపుణ్యాన్ని వెలికి తీసి దీని ఇంగ్లీష్ నేర్చు కోవచ్చన్నారు. ఇంగ్లీషు సులభతరంగా నేర్చుకునేలా చార్టులు ప్రదర్శించిన విద్యా ర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, విక్రమ్, శ్యాంసుందర్, హసీనా,అనిల్ రాజేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు

- నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోతే రమేష్



నవతెలంగాణ - ములుగు

నిరుద్యోగ కళాకారులను గత పాలకులు విస్మరించారని శాసనమండలిలో ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ప్రస్తావించడం సంతో షక రమని, ఇందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోతె రమేష్ అన్నారు. ఆదివారం ములుగు లో అంబేద్కర్ విగ్రహం వద్ద మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. అసలైన కళాకారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఉపేందర్, పూలేపాక యాకయ్య, గద్దల రాజేందర్, మందపల్లి నవీన్, జేఏసీ జిల్లా నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ తదతరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్న కలెక్టర్లు

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ధోత్రే వెంకటేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ వేరు వేరుగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. పూజార్లు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం పూజారులు, ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి, అమ్మవారి ప్రసాదం సమర్పించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పూజార్లు కొక్కెర రమేష్, వంశి, ఎండోమెంట్ అధికారి జగన్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ సందర్శన



మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ సకుటుంబ సపరివారంగా ఆదివారం రోజున వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సార లమ్మ, పగటిద్దరాజు, గోవిందరాజుకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి సన్మానించారు. ఆయన వెంట గతంలో ములుగు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించిన, పస్రా సిఐ రవీందర్ మిత్రుడు మెదక్ సీఐ బండారి రాజు, ఆర్మీ రమేష్, పూజారులు, ఎండోమెంట్ అధికారి జగదీశ్వర్, తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామ శివారులోని ఉన్న మోక్ష రిసార్ట్స్‌లో ఆదివారం పస్రా సిద్ధార్థ పాఠశాలలో పాఠశాల 2006 -2007 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఉపా ధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారి వారి జీవితాలలో స్థిరపడిన విధా నాన్ని అనుభవాలను ఒకరినొకరు చెప్పుకుంటూ సరదాగా గడిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఒకచోట కలవడం అనుభూతిగా మిగిలిపోతుందని విద్యా ర్థులు తెలిపారు. తాము క్రమశిక్షణతో పెంచిన విద్యార్థులు ఈ రోజు స్థిరపడడం ఆనందాన్ని కలిగిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని దుప్పి మృతి



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ప్రమాదవశాత్తు చుక్కల దుప్పి మృతిచెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున వెలుగు చూసింది. సంఘ టన వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్వాయి నుండి మేడారం రహదారిలో ఆదివా రం తెల్లటి చుక్కల దుప్పి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడిన దుప్పి అక్కడికక్కడేమృతి చెందింది. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ నరేందర్, ఎఫ్ఎస్ఓ లింగం నాయక్ తో కలిసి వచ్చి ప్రమాద ఘటనలోనే దుప్పి మృతిచెందినట్లు నిర్ధారించారు. నార్లా పూర్ పశువైద్యాధికారితో పోస్టుమార్టం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచనామా చేసి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ఫారెస్ట్ బీట్ అధికారులు రవికాంత్, కళ్యాణి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఉద్దేశ్య పూర్వకంగానే అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ఇప్పుడు ఈ దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని శాస్త్రాన్ని రాజ్యాంగంలో అమలు చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా, ఈ దేశ ప్రజలను అవమానించేలా, పార్లమెంటు నిస్సిగ్గుగా మాట్లాడాలని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, ఎంపెల్లి అజయ్, రాజు, గబ్బెట కొమురయ్య, సాకి నరసింగం, ఎర్ర రవి, శోభ, కొమురయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి కొమ్మూరి పరామర్శ..

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆరుగొండ పరుశురాములు సతీమణి ఆరుగొండ జ్యోతి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మనోధైర్యాన్నిచ్చారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాలిరెడ్డి, చేర్యాల మండలం అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, పడమటి కేశవాపూర్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, నాయకులు జంగిటి విద్యనాథ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ..

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నేలపోగుల గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నటువంటి గైని కోటేశ్వరి ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈవిషయం తెలు సుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య కోటేశ్వరి పార్థీవ దేహం పై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అబ్బగోని ప్రదీప్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గుగ్గిళ్ళ హరికృష్ణ, గౌడ సంఘం అధ్యక్షులు పరిధిల అంజయ్య ఉపాధ్యక్షులు చిన్న కృష్ణ, ఆకుల గౌడ కులపెద్ద మనుషులు మచ్చుపాటి వెంకన్న, గైని కృష్ణమూర్తి, అబ్బగోని ప్రవీణ్, మంతపురపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-దేవరుప్పుల



క్రిస్మస్ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో 300 మంది పేద కుటుంబాలకు రూ.మూడు లక్షల 30 వేల సరుకులను అందజేశారు. ఈసందర్భంగా బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నిధిని ప్రతి సంవత్సరం నిరుపేదలకు అందిచడం సంతోషంగా ఉందన్నారు.

ఎస్సీ వర్గీకరణకై మాదిగలంతా ఏకం కావాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండే మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు మాదిగలు ఏకం కావాలని ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాజకీయాలకతీతంగా జాతినంత ఒక్కటి చేసి ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండలంలోని వడిచర్ల గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గండి కరుణాకర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ వడిచెర్ల నూతన గ్రామ కమిటీ ఎన్నిక

గ్రామ అధ్యక్షులుగా గండి కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గండి సుభేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎర్రవెల్లి ప్రశాంత్ మాదిగ, కార్యదర్శులుగా గండి ఆంజనేయులు మాదిగ, గండి కుమార్ మాదిగ, దండి అనిల్ మాదిగ, సంయుక్త కార్యదర్శులుగా గండి చంద్రశేఖర్ మాదిగ, కడారి అరవింద్ మాదిగ , సహాయ కార్యదర్శులు కొనింటి అశోక్ మాదిగ, జోగు సాగర్ మాదిగ ప్రచార కార్యదర్శులు గండి సంపత్ మాదిగ, గండి యాకన్న మాదిగ, కార్యవర్గ సభ్యులుగా గండి నాగరాజు మాదిగ, గండి క్రాంతికుమార్ మాదిగ, గండి అనిల్ మాదిగ, జింక మహేష్ మాదిగ, గుగ్గిళ్ళ హరీష్ మాదిగ, సలహాదారులు కానుగంటి సందీప్ మాదిగ, గండి అనిల్ మాదిగ, కాసాని అజయ్ మాదిగ గండి నరేష్ మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీకి కార్యదర్శిగా గండి కార్తీక్ మాదిగ ఆర్ఎంపీని ను ప్రకటించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దమనుషులు, యువకులు గండి యాదగిరి, గండి శ్రీనివాస్, ఏడవెల్లి యాకన్న, గండి కృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రజా నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్ మనవరాలు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, కృష్ణంరాజు, అజీమ్‌లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి కృప తనపై ఉండాలని కోరారు. ఈసందర్భంగా తదితరులు పాల్గొన్నారు.



సాగరం గ్రామ అభివృద్ధికి కృషి చేయండి

ఎమ్మెల్యే కడియంను కలిసిన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తీగల నాగరాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్:



సాగరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తీగల నాగరాజు అన్నారు. ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో గ్రామ అభివద్ధి కృషి చేయాలని, వివిధ సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గత రోడ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్ల విషయం, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షులు రమాదేవి, కత్తుల సుమన్, తాటికాయల చేతన్, బొజ్జ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు మొదలైన ప్రక్రియ..

నూతన రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణ
బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు చర్యలు
వివరాలు 25 లోగా టీపోల్‌లో నమోదు
కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



పంచాయతీ పోరుకు ఎన్నికల ప్రక్రియ మొదలైందని, కొత్త రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు, అందులో భాగంగానే త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు ప్రక్రియ మొదలవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్, పంచాయతీ రాజ్ కమిషన్ నుంచి నోటిఫికేషన్ రావడమే తరువాయి అని, ఈ పాటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరుకున్నదని, అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు ఉన్నాయని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రతీ విభాగానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు వివరించారు. కాగా పంచాయతీ సమరానికి ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో అధికారులు చకచకా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే ఈ నెల 7 నుంచి 12 వరకు మండలాల్లో గ్రామాలలో పోలింగ్‌స్టేషన్‌ల ముసాయిదా తుది జాబితాను ప్రదర్శించారు. 16న కలెక్టర్ అప్రూవల్ తీసుకుని 17న మండలాల్లో ప్రదర్శించారు. 2576 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అభ్యంతరాలు ప్రజల నుంచి రాకపోవడంతో అధికారులు ఎన్నికలను అదే పోలింగ్ కేంద్రాలలో నిర్వహించనున్నారు. జిల్లాలో 283 జీపీలలో 2576 వార్డులు ఉన్నాయి. అందులో 4,17,297 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 206342 ఉండగా, మహిళలు 210950 ఓటర్లు, ఇతరులు (ట్రాన్స్ జెండర్స్) 5 ఉన్నారు. పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు 4608 అధికంగా ఉన్నాయి. టీపోల్‌లో అప్‌లోడ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నిర్ణయ అనే యాప్‌ను రూపొందించింది. ఆ యాప్‌లో టీ పోల్ పోర్టర్‌లో ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాలు వివరాలు ఈ నెల 25లోగా నమోదు చేయాలని ఆదేశించింది.

బ్యాలెట్ పేపర్ ముద్రణకు తగిన ఏర్పాట్లు

ఎన్నిక ప్రక్రియకు కీలకమైన బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరింది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు వచ్చాయి. త్వరలోనే అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం ఎప్పుడైనా నిర్వహించే అవకాశాలు ఉండటంతో కలెక్టర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 12 విభాగాలకు 12 మంది జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఇటీవల నిర్వహించిన అధికారుల సమీక్షలో ఆదేశించారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం: కలెక్టర్

ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉన్నాం . అందుకు గ్రామ స్థాయిలోని పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేశాం. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు రాగానే తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తాం.

పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి..

బాల్య స్మృతులు ఎంతో గొప్పవి.. మరువలేనివి
స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్





ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్య కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మండలం కూనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈస్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివీద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు, విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారన్నారు. త్వరలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదుల నిర్మాణం కొరకు మంజూరు ఇస్తానన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలకు మిని బస్సును ఏర్పాటు చేస్తానన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచే యాలన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కూనూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన తర్వాత కూనూరుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశానని, సబ్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లతోపాటు సీసీరోడ్లను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈకార్యక్రమంలో సభ అధ్యక్షులు నాగమల్ల అశోక్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు నాగమల్ల అశోక్, పిట్ట రాజు, ఆడెపు శ్రీనివాస్, ప్రమోద్‌రెడ్డి, పల్లె పార్థీ జయపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సరిత, శోభారాణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదారి పట్టించేందుకు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్..

అమిత్‌షాను మంత్రి పదవీ నుండి తొలగించాలి
భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



దేశ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై తప్పుడు పద్ధతిలో ఎఫ్ఆర్ఐ నమోదు చేశారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించి, పార్టీ నుండి సస్పెండ్ చేయాలని భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, ప్రజాప్రతినిధులతో కలిసి వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు 400 సీట్లు లక్ష్యంగా మోడీ ప్రచారం చేశారని, 400 సీట్లు బిజెపికి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారనే అనుమానంతో ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇచ్చారని వివరించారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని, 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పండుగ వాతావరణంలో అంబేద్కర్‌ను తలుచుకుంటే రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేని కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా రాజ్యసభలో వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. పార్లమెంటులో అదాని పట్ల, మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న సంఘటనలపై చర్చ పెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుండగా దేశ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. పార్లమెంటును సజావుగా నడిపించే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఎన్నికల సమయంలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం మరిచిపోయి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. దేశంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అందుతున్నాయని, బిజెపి మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారం చేపట్టినప్పటికీ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కోసం ఎలాంటి పథకాలను అమలు చేయడం లేదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా పదవులు చేపట్టిన అమిత్‌షా, మోడీ అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే దేశ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మహిళా పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా రేషన్ బియ్యం దందా..!

గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. గ్రామగ్రామాన ఇంకొంచెం వివరంగా చెప్పాలంటే పెద్ద గ్రామాల్లో నాలుగు ఐదు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇదేమి రహస్యం కాదు. అంతా బహిరంగమే. ఈఅక్రమ దందాను అరికట్టాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది ధ్రుతరాష్ట్రుని పాత్రను రక్తి కట్టించడంలో నిమగ్నులయ్యారు. జిల్లాలో 12 మండలాల్లో 336 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా తెలుపు రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు బియ్యం సరఫరా అవుతున్నాయి. ఈరేషన్ దుకాణాలకు జిల్లాలో ఉన్న మూడు ఎంఎల్ఎస్. (మండల స్థాయి సరఫరా) పాయింట్ల ద్వారా డీలర్లకు స్టేజ్-2 కాంట్రాక్టర్ బియ్యాన్ని సరఫరా చేస్తారు. రేషన్ దుకాణాల ద్వారా అందుతున్న బియ్యం చాలావరకు అక్రమ మార్గంలోకి వెళ్తున్నాయి. ఇందుకు చాలా చోట్ల రేషన్ డీలర్లే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారనేది బహిరంగ రహస్యమే. గతంలో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతున్న సమయంలో పోలీసులు పలువురు వ్యాపారులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. దీంతో ఈవ్యాపారం కొంతకాలం చాటు మాటుగా జరిగింది. ఇప్పుడు మాత్రం బహిరంగంగానే సాగుతోంది. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కొంతమంది బియ్యాన్ని సేకరిస్తారు. సేకరించిన రేషన్ బియ్యం పెద్ద ఎత్తున సమకూరిన తర్వాత గ్రామంలో కొలువు తీరిన బియ్యం కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తారు. అక్కడ నుండి టాటా ఏసీల్లో ఇతర భారీ వాహనాల్లో కాకినాడతో పాటు ఇతర రాష్ట్రాలకు సరఫరా అవుతాయి. ఇదంతా సంబంధిత (పౌరసరఫరాల) శాఖ అధికారులకు తెలిసి జరుగుతుందో, తెలియకుండా జరుగుతుందో కాని ఈఅక్రమ దందా యదేచ్ఛగా ఇంకా చెప్పాలంటే విచ్చలవిడిగా సాగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు, రాజపేట మండలాల్లోని పలు గిరిజన తండాలకు చెందిన వ్యక్తులు గ్రామాల్లో, వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. ఇది వారి వృత్తిగా మారిపోయింది. అప్పుడో ఐదు క్వింటాళ్ళు, ఇప్పుడో పది క్వింటాళ్ల అక్రమంగా తరలిస్తుండగా పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈఅక్రమ దందా మాత్రం రోజు రోజుకు విస్తరిస్తూనే ఉంది. జిల్లాలో 336 రేషన్ దుకాణాలు ఉంటే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రాలు కూడా అదే సంఖ్యలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాబోయే ఒకటి, రెండు నెలల్లో రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న రకం బియ్యం సరఫరా చేస్తుందన్న వార్తల నేపథ్యంలో ఈఅక్రమ దందా విచ్చలవిడిగా రెచ్చిపోయే అవకాశం ఉండడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టేందుకు ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

గౌడ జన హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ-పాలకుర్తి



గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకొని, వృత్తిలో ప్రమాదవశాత్తు గాయపడిన గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పూజారి సతీష్ గౌడ్ ఇటీవలే ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది రాఘవపురంలో గల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సతీష్ గౌడ్ ను ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలన్నారు. సతీష్ కుటుంబానికి ప్రభుత్వమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. గీతా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాటమయ్య రక్షక కవచం సేఫ్టీ మోకులను గీత కార్మికులందరికీ అందించాలన్నారు. ఈకార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు కమ్మగాని పరమేశ్వర్‌గౌడ్, గూడ దామోదర్ గౌడ్, బండి సోమయ్య గౌడ్, బుర్ర కుమార్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, కమ్మగాని యాకయ్య గౌడ్, పులి కొమురెల్లి గౌడ్, పూజారి నారాయణగౌడ్, పూజారి కుమారస్వామిగౌడ్, పూజారి సురేష్ గౌడ్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలకు బబ్బూరి మహేష్ ఎంపిక

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి బబ్బూరి మహేష్ సీఎం కప్ ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్-2024కి స్టేట్‌కి ఎంపిక కావడం ఎంతో సంతోషకర విషయమని పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు, సామాజిక పునర్నిర్మాణం కోసం క్రీడలను ఒక మార్గంగా ఉపయోగించాలనేదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం బబ్బూరి మహేష్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్నలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ యాదయ్య మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల కేంద్రం మాజీ సర్పంచ్ గట్టగల్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. మృతుని భార్య పెంటమ్మ కుమారులు మహేందర్, శ్రీవారి, దశరథలు ఉన్నారు. మాజీ సర్పంచ్ మృతితో మండల కేంద్రంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఆసుపత్రిలో మృతిని కుటుంబాన్ని కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, నాయకులు మహేష్, శ్రీనివాస్‌లు పరామర్శించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నర్మెట్ట

దేవాదాయ శాఖామంత్రి కొండ సురేఖ సహకారంతో కన్నెబోయిన రామకృష్ణ రూ.55వేలు, బానోతు రఘులకు రూ.లక్ష 25 వేల ఎల్‌వోసీల చెక్కులు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, నర్మెట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, సింగల్ విండో డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, ఓబీసీఎల్ మండల అధ్యక్షులు బండి అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చెవుల పరశురాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, హనుమంతపురం గ్రామ శాఖ అధ్యక్షులు కాల్ అశోక్, నర్మెట్ట ఉపాధ్యక్షులు కొన్నె తిరుపతి, యూత్ అధ్యక్షులు పల్లె ప్రభుదాస్, మాజీ ఉపాధ్యక్షులు కొన్నె ఆంజనేయులు, సీనియర్ నాయకులు దొండకాయల కుమారు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ.. బియ్యం అందజేత

నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ నియోజకవర్గం నర్మెట్ట మండల కేంద్రములో కొలిపాక రాజా ఎల్లమ్మ (76) ప్రజ్ఞాపురం పోచమ్మ (60) గత వారం రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పి వారి దశ దినకర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కళ్యాణం మురళీ, నర్మెట మండల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞపురం శ్రీధర్, మహిళా గ్రామ అధ్యక్షురాలు పులి రేణుక, యూత్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మహేష్, గొట్టె రాజశేఖర్, గ్రామ యూత్ అధ్యక్షులు పల్లె ప్రభుదాస్, గ్రామ ఉపాధ్యక్షులు కొన్నే తిరుపతి, ఆనందస్ నాగరాజు, నర్మెట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ, మాజీ ఉపాధ్యక్షులు కొన్నే ఆంజనేయులు, మాజీ వార్డ్ నెంబర్ కొలపాక స్వామి, ప్రజ్ఞాపురం ఆంజనేయులు, ప్రజ్ఞాపురం కనకయ్య, తీగుళ్ల భూపతిరెడ్డి, పులి కనకయ్య, ప్రజ్ఞాపురం కరుణాకర్, ప్రజ్ఞాపురం భాస్కర్, సంగీ మల్లేశం, కొలేపాక మల్లేశం, గాదరత్నం, కోలేపాక పోచయ్య, ప్రజ్ఞాపూరం మల్లేష్, ప్రజ్ఞాపురం యాదగిరి, ప్రజ్ఞాపురం రమేష్, ఎన్ఎస్ ఐ యూత్ అధ్యక్షులు మేడిపల్లి ఉదయ్, మేడిపల్లి శంబయ్య, గాదర ఆగస్టీన్, ప్రజ్ఞపురం పాపయ్య, గులేపాక సామిల్, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, ప్రజ్ఞాపురం ఆంజనేయులు, ప్రజ్ఞాపురం మల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలు చెరువు కట్టలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

యాసంగి పంటలను సాగు చేయడానికి రైతాంగానే ఆదుకోవాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపెల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు



తెగిపోయిన ఎస్సారెస్పీ కాలువలు, తెగిపోయిన చెరువుల కట్టలను తక్షణమే మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల శాఖ కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వానికి డిమాండ్ చేసినట్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు, ఇనుగుర్తి మండల గ్రామాలుగా వేలాది ఎకరాలకు నీరు అందించడం డీపీఎం-48 నుండి ఎస్సారెస్పీ సుమారుగా 23 కిలోమీటర్లు 10 ఆర్‌వన్ కాలువ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మర్రికుంట తండా వద్ద ఎస్సారెస్పీ కాలువ ధ్వంసమయింది. దానివల్ల సాగునీరు సాధ్యం కాదని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో ఎర్రబెల్లి గూడెం శివారులో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం జరిగిందని, అదేవిధంగా మదన తుర్తి గ్రామానికి రావలసిన కాలువ పూర్తిగా ధ్వంసం కావడం వల్ల ఆ గ్రామ రైతులకు చెరువులలో నీరు రాక ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపాడు. మునిగలవేడు పంతులుతండా నుంచి వచ్చిన కెనాలికాలువ ద్వారా మునిగలవేడు మామిడికుంటకు కాలువను ఏర్పాటు చేసి నీరు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో కెనాలి కాలువలలో చెట్లు అధికంగా పెరిగి ఇబ్బందిగా ఉందని, కాలువలకు మరమ్మతులు చేసి ఎస్సారెస్పీ నీళ్ల వదలాలని, రైతులకు యాసంగి పంటలకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి భూక్య భిక్షపతి మంగ్య నర్సయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 26, 27 తేదీల్లో

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సమావేశాలు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్‌లో ఈనెల డిసెంబర్ 26, 27 తేదీలలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నట్లు ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ బాణాల గోపి తెలిపారు. మరిపెడ మండల కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా బాణాల గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు కార్పొరేట్ స్కూల్లో ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని అందుకనే విద్యా వ్యాపారం కుట్రలపై యుద్ధం చేయాల్సిందేనని వారు వాపోయారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయడంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్ఈపీ 2020ని భారతదేశ అంతటా అమలు చేసి పేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు చదువును దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఈపీ2020 ని రద్దు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆగదన్నారు. ఈకార్యక్రమంలో ఆంగోతు నరేష్, ప్రవీణ్, యాకుబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికార కార్యక్రమానికి హాజరుకాని అధికారులు





నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి దళిత నేత గడ్డం వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమానికి మండల పరిషత్, రెవెన్యూ, వైద్య, తొర్రూరు మున్సిపల్ కార్యాలయాల అధికారులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ తొర్రూరు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వివరిస్తున్నారు. దీనిపై దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడానికి కూడా మహనీయుడు నోచుకోకపోవడం బాధాకరమైన విషయం. అయితే అధికారులు ఆదివారం కావడంతో ఇంటి దగ్గరే ఉంటూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పర్యవేక్షిస్తున్నారంటూ క్షేత్రస్థాయిలోకి వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి ఇదే నిదర్శనంగా చెప్పవచ్చు. ఆర్డీవో కార్యాలయంలో మినహా తొర్రూరు మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ, ఈజీఎస్ ఏపీవో సిబ్బంది ఎవరు కూడా కార్యాలయానికి వచ్చిన సమాచారం కూడా లేదు.

సోషల్ మీడియాలో వైరల్..

సోషల్‌మీడియాలో వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హడావుడిగా అప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులు వచ్చి ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు..

నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

ఎఐకేఎంఎస్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



నవతెలంగాణ-గార్ల:

కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తీసుకువస్తున్న నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడాల భిక్షపతి, గౌని ఐలయ్యలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి నెహ్రూ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .రైతు సమస్యల పరిష్కారానికి తక్షణమే అన్ని రైతు సంఘాలతో చర్చించాలని, గ్రేటర్ నోయిడాలో జైల్లో ఉన్న రైతు ఉద్యమకారులు అందరిని విడుదల చేయాలని, ఎంఎస్‌పీని తిరస్కరించే వ్యవసాయం, రైతుల సంక్షేమం డిజిటలైజేషన్ ఒప్పందం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్‌పై కార్పొరేట్ నియంత్రణను అనుమతిస్తుందని, వ్యవసాయ సేకరణకు మార్కెటింగ్ యాక్సెస్ రాష్ట్రాల సమాఖ్య హక్కులపై అతిక్రమన తగదన్నారు. .ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఎం.మురళీకృష్ణ, జి.దేవేందర్, బి.సాంబయ్య, బాలరాజు, వెంకన్న, శ్రీనివాస్, జి.భద్రయ్య, శంకర్, బజారయ్యా మాజీ సర్పంచ్ కె.బాబురావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మేరుగు పున్నమ్మ (80) వృద్ధురాలు ఆదివారం గుండెపోటుతో మరణించారు. వృద్ధురాలికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వద్దురాలి అకాల మరణంతో అమ్మాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోగులకు మైత్రి ఉచిత సేవలు.. మానుకోటలో మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-మహబూబాబాద్



మానవసేవయే మాధవసేవగా భావించి రోగులకు సేవ చేయాలనే ఉద్దేశంతో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ బాలునాయక్ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని కంకర బోర్డ్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఎండి ఫిజీషియన్ డాక్టర్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు అందజేశారు. 450 మంది రోగులలకు బీపీ షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈక్యాంప్ లో నిమ్స్ వైద్య నిపుణులు ఎంఎస్ ఆర్థోపెడిక్ డాక్టర్ ఫైసల్ షేక్ రియాజ్, రమేష్, ఫారూక్, ఫహాద్, యాకూబ్ పాషా, ఖాజా, తియాజ్, బాబీ, ఇన్నా, రిజ్వాన్, ఫకీర్ ఆసిఫ్ అలీ, సలీం, మహమూద్, ఖాజపాషాలు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకురాలు బాల మాయాదేవి

నవతెలంగాణ- మహబూబాబాద్



ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6, 7, 8లను వెంటనే పరిష్కరించాలని, ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్‌కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఎపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు. ఓటర్ అవగాహనపై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు, ఓటు హక్కుపై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో, దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి షెడ్యూలు ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ కు వివరించారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని 100 శాతం ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. వసతి గృహంలో శానిటేషన్ పక్కగా నిర్వహించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సరిచూసుకోవాలని, పిల్లల యొక్క మానసిక, విద్య, వైద్య స్థితిగతులను ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, స్వీప్ నోడల్ అధికారి మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సంబంధిత అధికారులు తహసీలార్లు ఎలక్షన్ సూపరింటెండెంట పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే.. 'పంతుల'మ్మలు..!

సమ్మెలో టీచర్లు.. ముందుకు సాగని బోధన

సిలబస్ పూర్తయ్యేనా..? పది ఫలితాలపై ప్రభావం..

విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన..

నవతెలంగాణ-పెద్దవంగర:



కేజీబీవీ విద్యార్థులే పంతులమ్మ అవతారం ఎత్తారు. గత పన్నెండు రోజులుగా టీచర్లు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. దీంతో పదో తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పరీక్షలు దగ్గర పడుతుండటం, ఉపాధ్యాయులు లేకపోవడంతో పై తరగతుల విద్యార్థులు, దిగువ తరగతుల విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. ఉపాధ్యాయులు సమ్మె విరమించి పాఠాలు చెప్పే పరిస్థితి కనిపించకపోవడంతో విద్యార్థులే టీచర్లుగా మారారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు సత్వరమే తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా పాఠాలు చెప్పే వారు లేకపోవడంతో విద్యార్థినిలు ఆట, పాటలతో గడుపుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థినిలకు రక్షణగా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం, సమ్మె ప్రభావం పదో తరగతి ఫలితాలపై పడుతుందని, విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు ఇవే..

ఉద్యోగులు అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలి. అప్పటి వరకు ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి. ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా రూ.20 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలి. పదవీ విరమణ చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు చెల్లించాలి. ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు వెయిటేజ్ కల్పించాలని, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో 671 మంది విధులు..

పెద్దవంగర మండలంలో సీఆర్పీలు 4, కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది 19, పీటీఐ 2, మొత్తం 25 మంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా మహబూబాబాద్ జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సీఆర్పీలు 77, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు13, సీసీఓలు 12, ఎల్ఈఆర్పీలు 20, మెసెంజర్లు 13, ఎస్ఓలు 16, పీటీఐలు 59, డీపీవోలు 5, కేజీబీవీ ఉపాధ్యాయులు 256, కేజీబీవీ బోధనేతర సిబ్బంది 134, టీజీఎంఎస్ హాస్టల్ బోధనేతర సిబ్బంది 66 మంది, మొత్తం 671 మంది ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నాం

గంగారపు స్రవంతి, కేజీబీవీ ఎస్ఓ పెద్దవంగర



సమ్మెలో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నాం. ప్రతి రోజూ ఒక ఉపాధ్యాయురాలిని విద్యార్థుల పర్యవేక్షణకు ఉంచుతూ, రక్షణ కల్పిస్తున్నాం. వేతనాల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి, ఉద్యోగ భద్రత కల్పించాలి.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

వేముల సంతోష్, సీఆర్పీ-పెద్దవంగర



కొన్నేళ్లుగా విద్యా శాఖలో విధులు నిర్వహిస్తున్నాం. ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న చిల్లర వ్యాపారులు..!



మండల కేంద్రంతో పాటు గ్రామాలలో జోరుగా పత్తి చిల్లర కాంటా దందా..

అన్న దాతల కష్టం..

లైసెన్స్ లేని చిల్లర వ్యాపారుల పాలు..!

నవతెలంగాణ-గార్ల:

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గార్ల మండలంలో అనేక ప్రాంతాల్లో పత్తి, చిల్లర కాంటా వ్యాపారం ఊపందుకోవడంతో రైతన్నలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. మండల కేంద్రంలోని పలు కిరణం షాపులు, ఇతర ప్రాంతాలలో దాదాపుగా 15 కి పైగా చిల్లర కాంటాల షాపులు ఉన్నాయి. ఇక్కడ చిల్లర వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. అతి తక్కువ ధరలకు పత్తి కొనుగోలు జరిపిన వ్యాపారులు తూకాల్లో మోసాలు, గిట్టుబాటు ధర ఇవ్వక రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. జోరుగా చిల్లర కాంటాల వ్యాపారం సాగుతున్నా మార్కెటింగ్ అధికారులు చూసి చూడనట్లు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. చిల్లర కాంటా వ్యాపారుల మోసాలతో సీజన్ ముగింపు సమయంలో పత్తి రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. కొందరు చిల్లర వ్యాపారులు తూకంలో మోసం, ఎలక్ట్రానిక్ కాంటాల టాంపరింగ్ చేస్తున్నారు. సిండికేట్‌గా ఏర్పడి అతి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. సీజన్ ప్రారంభంలో చిల్లర కాంట వ్యాపారులు మండలంలోని పలు గ్రామాలలో సంచరిస్తూ తెల్లవారుజాము నుంచే రైతుల ఇండ్ల వద్దకు వెళ్ళి గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని చిల్లర వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది. అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు. రైతు అవసరాల నిమిత్తం కోసం పత్తిని అమ్మడానికి తీసుకువస్తే వారి వెంట పడి మేము కొంటాం అని వాహనాలు ఆపి వారి దగ్గర నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ కాంటా పెడుతూ సంచి తరుగు అంటూ రైతులను దళారులు నట్టేట ముంచుతున్నారు. రైతు పత్తిని మార్కెట్ లోనే అమ్ముకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ దళారులు గ్రామాలలో సంచరిస్తూ కాంటాల ఏర్పాటు, హమాలీ కార్మికులతో కుమ్మక్కై క్వింటాకు 2-3 కేజీలు బరువు తక్కువ వేస్తూ చిల్లర వ్యాపారులు పత్తి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ప్రతిసారి ఇదే తంతు కొనసాగుతున్నదని రైతులు వాపోయారు. అయినా అధికారుల తనిఖీలు లేకపోవడంతో రోడ్డు వెంట విచ్చలవిడిగా పత్తి కాంటాలు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సీజన్ ప్రారంభంలో చిల్లర కాంట వ్యాపారంపై హల్‌చల్ చేసిన సంబంధిత అధికారులు తరువాత పట్టించుకోకపోవడంతో చిల్లర కాంట వ్యాపారం మళ్ళీ ఊపందుకుంది. సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో, మండలం లోని పలు గ్రామాలలో చిల్లర వ్యాపారులపై చర్యలు తీసుకొని,చిల్లర వ్యాపారాన్ని అరికట్టాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేయాలి

సంఘీభావం ప్రకటించిన టీపీటీఎఫ్

నవతెలంగాణ-నెల్లికుదురు



సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖల విలీనం చేసి వారికి పనికి తగిన వేతనం అందించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు వై.యాకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో 16 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీపీటీఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆదివారం సంఘీభావం ప్రకటించి మద్దతు తెలియచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పనికి తగిన వేతనం చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారిని విద్యాశాఖ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వారు చేస్తున్న సమ్మెను విరమింప చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ వారి సమ్మెకు మండల శాఖ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం రాష్ట్ర శాఖ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మద్దతు ప్రకటిస్తూ తీసిన కరపత్రాలను పంపిణీ చేశారు . ఈకార్యక్రమంలో మండల కమిటీ జె.రాజు, కె.భిక్షపతి, కె.జయప్రకాష్, సత్యనారాయణ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఎం సుధాకర్, జె.కవిత, భాస్కర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్యభట్ట వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 28న డివిజన్ కేం ద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో జరిగే 18వ వార్షికోత్సవ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పాఠశాల కరస్పాండెంట్ నెలకుర్తి మధుకర్ రెడ్డి కోరారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యభట్ట పాఠశాలను 2006-07వ సంవత్సరంలో ప్రారంభించామని, పాఠశాల స్థాపించి 18 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవార్షికోత్సవంలో గత అనుభవాలు, జరుగబోయే నిర్ణయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రునాయక్‌లు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్ననట్లు తెలిపారు. తమ పాఠశాలకు సీబీఐసీ అనుమతి వచ్చిందన్నారు. వార్షికోత్సవంలో భాగంగా పాఠశాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ శశికళ, ఉపాధ్యాయులు అశోక్, రామ్మూర్తి, మమత తదితరులు పాల్గొన్నారు.



బిల్డింగ్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..

బీసీ డబ్ల్యూఎఫ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న బిల్డింగ్ కార్మికులందరికీ ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని బీసీడబ్ల్యూఎఫ్, సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ మండలంలోని ఆనేపురం, ఇటుకల పాడుతండా, ఎలమంచిలి తండా, తదితర ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడుతూ పని వద్ద కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోగా గత రెండు నెలల నుండి రాలేదని, సాంకేతిక కారణాలతో కార్డు ఆన్‌లైన్ కావడం లేదని అధికారులు దాటివేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఉప్పలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సిగ్నల్ ప్రాబ్లమ్ చూపడం సరైంది కాదని ఆయన ధ్వజమెత్తారు. గత రెండు నెలల నుండి కార్మికులు లేబర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికునికి కార్డు అందే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ రంగం కార్మికులు పటన్ మబ్బులాన్, పటాన్ రంజాన్, కొండ వెంకన్న, చెక్కల యాకన్న, కొమర వీరన్న, చిత్రాల ఉపేందర్, శశిరేఖ, పఠాన్ బేగం, పిట్టల మదర్ కొమర చిరంజీవిలు ఉన్నారు.

పద్మశాలిల అభివృద్ధి కోసం కలిసికట్టుగా ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం సామల నర్సయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశాలి ముద్దుబిడ్డ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు హాజరై పద్మశాలీల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని, సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలని కొనియాడారు. దీనిలో ఉపాధ్యక్షులు సామల ఉపేందర్, కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న, యూత్ అధ్యక్షులు చలమల్ల కిరణ్, భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సామల రమేష్ కులబంధువులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
సోమవారం డిసెంబర్ 23, 2024

రాజ్యాంగం, అంబేద్కర్‌ను అవమానపర్చడం సరికాదు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవమాన పర్చేలా కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించడం సరికాదని కాంగ్రెస్ యూత్ నాయకుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో వలసవాదులకు మూలవాసుల యుద్ధం మళ్ళీ ఆరంభం కాబోతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పేరును అంతం చేయడానికి దిగొచ్చిన ఆధునిక మనువే ఈ అమిత్‌షా అన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ పై ఆయన చేసిన వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.భారత రాజ్యాంగానికి మొదటి విలన్ బీజేపీ ఐతే,రెండవ విలన్ అగ్ర వర?, ఆధిపత్యం లో వున్న ప్రతి పార్టీ,ప్రతి సంస్థ అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ధ శత్రువులని ప్రకటిస్తున్నామన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమే అన్నారు. కేంద్ర హెూం మంత్రి మాటల్లో అహంకారపూరిత నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగం ధ్వనిస్తుందని, వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.

ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆశీర్వచనాలు


నవతెలంగాణ - ములుగు



హైదరాబాద్ లోని దేవకి కన్వెన్షన్ హాల్ లో ములుగు జిల్లా మైనింగ్ ఏడి బొజ్జ మంజులత - జయ రాజు దంపతుల కూతురు డాక్టర్ హరిప్రియ - ఉషా కిరణ్ వివాహ మహెూత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ కార్యదర్శి , మాజీ ఎంపీటీసీ గుండె బోయిన నాగలక్ష్మి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

భూభారతి పైనే ఆశలు !

భూసమస్యల పరిష్కారంపై నమ్మకంగా రైతులు
మండలంలో 2 వేలకు పైగానే సాదాబైనామా దరఖాస్తుల పెండింగ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొస్తున్న భూభారతితో రైతులకు కష్టాలు తొలగిపోతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు ధరణి వెబ్సైట్లో పలువురు రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో పాత సైట్ను రద్దు చేసిన ప్రస్తుత ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేకంగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొస్తోంది. దీంతో భూసమస్యలు తొలగిపోవడమే కాక రైతుల భూములకు రక్షణ ఉంటుందని భావిస్తున్నారు.

మల్హర్‌రావు మండలంలో దాదాపు 2వేలకు పైగా సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్ ఉన్నాయి. 'ధరణి' తప్పుల తడకగా మారడంతో తమ భూములు కోల్పోతామనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. సాదాబైనామాకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో ఆ దరఖాస్తులు పెండింగ్ ఉండగా.. కొత్త చట్టంతో వీటికే కాక ఇతర సమస్యలకూ మోక్షం లభించనుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. భూసంబంధిత సమస్యలపై మండల రైతులు వెల్లువలా దరఖాస్తులు చేసుకున్నారు. మ్యుటేషన్, నాలా, పీపీబీ తదితర అంశాలపై ధరణి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించారు. ఇవి తహసీల్దార్ వద్ద 2,078, ఆర్డీఓ వద్ద మరికొన్ని పెండింగ్ ఉన్నాయి. ఇందులో పీపీబీ డేటా సవరణలకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. డిజిటల్ సంతకంతో సర్వే నంబర్లు లేనివి, పేరులో మార్పులు, చేర్పులకు సంబంధించి, సర్వే నంబర్లు లేనివి, నోషనల్ నుంచి పట్టా మార్పు, పట్టా భూమిలో కొంత మేర అమ్మినా పేరు మారకపోవడం వంటివి పెండింగ్లో ఉన్నాయి. ఇక తండ్రి పేరులో తప్పుల సవరణ. లింగం నమోదులో సవరణ, ఆధార్ నంబర్ లేనివి తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించాల్సి ఉంది. ఇక కొన్ని సమస్యలను కలెక్టర్ స్థాయిలో, అక్కడ కాకపోతే సీసీఎల్ఏ కు వెళ్లాల్సి వచ్చేది. కానీ భూభారతి చట్టం అమల్లోకి వస్తే ఆర్డీఓ స్థాయిలోనే 50 శాతానికి పైగా సమస్యలు పరిష్కారం అవు తాయని చెబుతుండడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఏళ్ల క్రితం సాదా కాగితాలపై రాసుకున్న అగ్రిమెంట్లకు సంబంధించి భూముల వివరాలను పడుతున్నా ఎటూ తెగలేదు. వెబ్సైట్లో కొందరు రైతుల భూమి వివరాలు లేకపోవడం, ఒకరి భూమి మరొకరి పేరుతో నమోదవడం వంటి సమస్యలను మొదట్లో ఎదురయ్యాయి. సాంకేతికపరంగా ఎదురైన కొన్ని అవాంత రాలను పరిష్కరిస్తుండగానే కొత్త సమస్యలు ఎదురయ్యాయి. ఇలా ఇప్పటివరకు కూడా రైతుల సమస్యలకు మోక్షం దొరకలేదు.

భూమి ఉంది.. రికార్డుల్లో లేదు

మండల కేంద్రమైన తాడిచెర్లలో 915 సర్వే నంబర్ లో 2.30 ఎకరాల భూమి ఉంది. పట్టా కలిగిన ఈ భూమిని సాగు చేసుకుంటున్నా ఆన్లైన్ రికార్డుల్లోకి మాత్రం ఎక్క లేదు. పలుసార్లు దరఖాస్తు చేస్తే సర్వే కూడా చేశారు. అధికారులను అడిగితే ఈ సర్వే నంబర్ ఖాళీ లేదని చెబుతున్నారు. కొత్త చట్టం వస్తోందని స్థానికులు చెప్పడంతో ఇకనైనా సమస్య పరిష్కారమవుతుందని నమ్మకం ఉంది.

-లక్ష్మీ, గృహిణి, తాడిచెర్ల

మార్గదర్శకాలు రాగానే ప్రక్రియ

రాష్ట్రప్రభుత్వం కొత్తగా భూభారతి కార్యక్రమాన్ని రూపొందించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన వెంటనే వీలైనంత త్వరగా పెండింగ్ దరఖాస్తులపై ద ష్టి సారిస్తాం. రెవెన్యూకు సంబంధించి ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించనున్నాం.

-తహసీల్దార్ రవికుమార్



సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వంతడుపుల రఘు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఏర్పాటుకై ఎన్నికలు జరిగాయి. జిల్లా నూతన అధ్యక్షుడిగా వంతడుపుల రఘు, ప్రధాన కార్యదర్శిగా బానోతు భార్గవ్,జిల్లా గౌరవ అధ్యక్షులుగా షేక్ ఇమామ్ బాబా, జిల్లా కోశాధికారి ఎల్ శిరీష, అధికారిక ప్రతినిధి, సోషల్ మీడియా ఇన్చార్జిగా శంకర్ వంగపల్లి, సంయుక్త కార్యదర్శిగా ఈ కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులుగా పి అంజలి, రాజునాయక్, వి స్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా రాజ్‌కుమార్, ఆశాకుమారి, రాష్ట్ర బాధ్యులుగా ముత్యం రెడ్డి ఎన్నికయరు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు లెక్కల వీరేశం మాట్లాడుతూ... రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. నేడు రాష్ట్రంలోని 2లక్షల50వేలపైగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాత పెన్షన్ పునరుద్ధరణకై ఎదురు చూస్తున్నారని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు సిపిఎస్ యూనియన్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. వారికి పదవి విరమణ తర్వాత ఆర్థిక భద్రతను, భరోసాను కల్పించే పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. ఉద్యోగులుగా సర్వీస్ మొత్తం ప్రభుత్వానికి సేవ చేస్తే పదవీ విరమణ తర్వాత ఉద్యోగుల న్యాయమైన పెన్షన్ రాకపోవడం బాధాకమన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి, రాష్ట్ర బాధ్యులు లింగం శ్రీనివాస్ దొంతుల కుమార్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నాగరాజు, బిళ్ళ సంపత్, హనుమంత నాయక్, మౌనిక, రాజమోహన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు తగవు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబుపై కొద్ది రోజులుగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు తగవని పలిమెల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మారుమూల ప్రాంతమైన పలిమెల మండల ప్రజలపై వారు చూపిస్తున్న ప్రేమ అభి మానానికి తమ నాయకులు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారిని ప్రజాక్షేత్రంలో తప్పకుండా శిక్షించడం జరుగుతుందన్నారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో లెంకలగడ్డ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ఉపాధ్యక్షులు సి హెచ్ వెంకటస్వామి మండల ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ సతీష్‌కుమార్, మైనార్టీ నాయకులు ఎస్‌కె హెూలీ, హైదర్, కమ్మల శ్రీనివాస్, నానువాల తిరుపతి, బండారి సంతురి లక్ష్మణ్, చెన్నూరు చంద్రకళచ మడప రామ, చెన్నూర్ జయ, ఆత్మూరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగని దందా..?

విచ్చలవిడిగా అంబర్, గుట్కా వ్యాపారాలు.. !

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రంలో విచ్చలవిడిగా నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్ల వ్యాపారం దందా జోరుగా సాగుతోంది. కట్టడి చేయాల్సిన అధికారులు పట్టించు కోకపోవడంతో సదరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మం డల కేంద్రంలోని వ్యాపార సంస్థల యజమానులు ఇతర ప్రాంతాల నుండి మహారాష్ట్ర నుండి అంబర్ గుట్కాలను దిగుమతి చేసుకొని డంపులు ఏర్పాటు చేసుకొని గ్రామాలలోని చిన్నచిన్న వ్యాపారస్తులకు అధిగ రేట్లకు అమ్ముతూ లక్షల గడిస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి. అంబర్ గుట్కా ప్యాకెట్లు అమ్మకూడదని అమ్మిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన బేఖాతర్ చేస్తున్నారు. ఇటీవల సదరు వ్యాపారులపై ఎలాంటి కేసులు లేకపోవడం, నిఘా లేకపోవడంతో వ్యాపారస్తులు డంపులు ఏర్పాటు చేసుకుని దందా కొనసాగిస్తున్నారని తెలిసింది. సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి అంబర్, గుట్కా విక్రయాల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె @ 13వ రోజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎండీ చాంద్‌పాషా వేణు అన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె ఆదివారం 13వ రోజు సెలవు దినం కావడంతో పిల్లలతో కలిసి దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. పర్మినెంట్ కావాలని రామకోటి, శివకోటి రాసి నిరసన తెలిపారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘము భాద్యులు కంకల రాజయ్య, చల్ల సునీత, సత్యనారాయణ, భవాని, నరేష్, కనకలక్ష్మి, రజిత, శ్రీనివాస్, నిర్మల, మహేందర్, సుదర్శన్, శ్రీలత, వరప్రసాద్, రమేష్, వసంత పాల్గొన్నారు.



అమిత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్‌సాగర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్‌సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి యువజన సంఘం నాయకులతో కలిసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ... అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే స్వేచ్ఛ, సమానత్వపు హక్కులు కల్పించారని అన్నారు. ఆ రాజ్యాంగం ద్వారానే బీజేపీ నాయకులు అధికారం చేపట్టారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్‌ను అభినందిస్తూ కేంద్ర మంత్రి అమిత్ షా కించపరిచి మాట్లాడడం బీజేపీ కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరిని నిదర్శనం అన్నారు. బీజేపీ బీజేపీ నాయకుల వైఖరి మారకుంటే బహుజనుల ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దుర్గం బిక్షపతి, ఎస్ రమేష్ పొలం సాంబయ్య, ముంజం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో సందర్శకుల సందడి..

నవతెలంగాణ-తాడ్వాయి



వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం భక్తులు వేలాదిగా దూర ప్రాంతాల నుండి తల్లుల దర్శనానికి పిల్లా పాపలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర నుండి భక్తులు వేలాదిగా తరలొచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు, కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి. కాగా మేడారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి భారీ బందోబస్తు నిర్వహించారు. దర్శనాలు సులువుగా జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టారు.

పోరాటాలతోనే ఎస్టీ వర్గీకరణ సాధ్యం : చందా లింగయ్య దొర

- తుడుం దెబ్బ 9 వ రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ఆదివాసీలు సుదీర్ఘ పోరాటాలు చేస్తేనే ఎస్టీ వర్గీకరణ సాధ్యమవుతుందని జాతీయ ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ చందా లింగయ్య దొర అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 9 వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభకు చందా లింగయ్య దొర పాల్గొని మాట్లాడారు. 1970 నుండి ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేయడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో చాలా చట్టాలు వచ్చాయన్నారు. వాటిని కాపాడు కోవడం లో నేటితరం యువత విఫలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు ఐక్యంగా ఉన్నప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆదిశ గా సంఘాలు ఆదివాసి ప్రజలని చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య, రాష్ట్ర మాజీ అధ్యక్షులు వట్టం నారాయణ దొర, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ, తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ యాసం రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురం శేషయ్య, కొమురం ప్రభాకర్, గంట సత్యం,కబ్బాక శ్రావణ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పునేం బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ, వట్టం కన్నయ్య, కుర్సింగ వెంకటేష్, పుణెం శ్రీనివాస్, దనసరి రామ్మూర్తి, మల్లెల రాము, ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వట్టం జనార్ధన్, చందా మహేష్, మహబూబాద్ అధ్యక్ష కార్యదర్శులు సువర్ణపాక వెంకట రత్నం, చీమల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీది ద్వంద్వ వైఖరి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రపంచ మేధావి అంబేద్కర్ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రేగుంట నరసయ్య, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారత దేశంలోని ప్రజలందరికీ సమానత్వ హక్కులు కల్పించాలని రాజ్యంగం రచించారని, తద్వారా బీజేపీ అధికారం చేపట్టి అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర హెూమ్‌మంత్రి బహిరంగ క్షేమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే వైఖరి కొనసాగితే పోరాటాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్, నియోజకవర్గ ఇన్చార్జి శిలపాక హరీష్, సింగరేణి కార్మికుడు శనిగరపు శ్రీనివాస్, పోతుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చిరంజీవి
- కాటాపూర్ స్థూపం వద్ద దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -తాడ్వాయి



పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి దిగి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం కాటాపూర్ లో సిపిఎం సిఐటియు గిరిజన సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కాటాపూర్ సెంటర్ స్థూపం వద్ద కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగం అవిష్కరణ 75వ వార్షికోత్సవం సందర్భంగా భారత పార్లమెంటులో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా వెంటనే ఆయన పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో మతోన్మాద భావజాలాన్ని బీజేపీ ప్రభుత్వం నాటాలని చూస్తుందని, అంబేద్కర్ ఒక్కరినీ విమర్శించినట్లు కాదని భారత దేశ ప్రజలను, రాజ్యాంగాన్ని కించ పరిచినట్టు ఉందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని భారతదేశంలో లేకుండా చేయాలని చూస్తుందని, దీనికి బదులు మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని చూస్తుందని అన్నారు. సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్నేని శీను మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వ్యవస్థలకు సంబంధించి కులాలకు మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని రూపొం దించిన అంబేద్కర్‌ను కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ కార్యదర్శి కాటా నర్సింగరావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బంధెల విజయ్, గీత కార్మిక సంఘం నాయకులు గట్టు మల్లయ్య, నాయకులు మొత్తం సంజీవ మల్లికార్జున్ బుప్పారావు బాబు వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాళేశ్వరం దేవస్థానం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు నేడు సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని దేవస్థానం ఈవో ఏ మారుతి పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో దేవస్థానం ఉద్యోగులతోపాటు సామాజిక సేవకులు, బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రముఖులు పాల్గొని సహకరించాలని కోరారు

'కాళేశ్వరం' కమిషన్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు పొడిగించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. మరికొంత మందిని కమిషన్ విచారించాల్సి ఉంది.

సీపీఎస్ యూనియన్ భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కేంద్రంగా ఇస్లామియా కళాశాల మైదానంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కంట్రి బ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయీస్(సీపీఎస్) యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగి నరేష్‌గౌడ్‌తోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడారు. ఆగస్టు 24న కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన నిర్ణయం మేరకు ఏప్రిల్ 1-2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నోటిపై చేయనున్న ఏకీకత పెన్షన్ విధానంను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను రెండు దశాబ్దాలుగా పీడిస్తున్న సీపీఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్ అమలు చేయాలని కాకతీ కదనభేరి నిర్వహించినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు వద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా పొంద లేకపోతున్నారన్నారని వాపోయారు. ఇటీవల కేంద్ర మంత్రిమండలి ఆమోదం మేరకు ప్రవేశపె ట్టనున్న యూనిఫైడ్ పెన్షన్ విధానంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి కంట్రిబ్యూషన్ రూపంలో వసూలు చేసిన రూ.10.5లక్షల కోట్ల పెన్షన్ నిధులు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లనున్నాయని అన్నారు. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగికి గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్, డీఏ ఆధారిత సర్వీస్ పెన్షన్, కమ్యూటేషన్ సౌకర్యాలు అందుతాయన్నారు. యూపీఎస్ విధానంలో ఉద్యోగి, ప్రభుత్వ నెల వారి కాంట్రిబ్యూషన్ ద్వారా జమైన పెన్షన్ నిధిని ఎంపీఎస్ ట్రస్ట్‌కు బదిలీ చేస్తే గాని సర్వీస్ పెన్షన్ నిర్ణయం జరగదని అన్నారు. కార్పొరేట్ అనుకూల విధానాలను వంతపడే కుహనా ఆర్థిక వేత్తలు ప్రభుత్వ ఉద్యోగు లకు పాత పెన్షన్ అమలు సిఫారసు చేయక పోవ డం సిగ్గుచేటని అన్నారు. 1ఏప్రిల్ 2025లో రానున్న ఈ విధానాన్ని చట్టసభల్లో వ్యతిరేకించాలన్నారు. ఇందుకు సీపీఎస్ యూనియన్ ఎమ్మెల్సీ అభ్యర్థి, కాకతీయ మెడికల్ కాలేజ్ ఎక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని చట్ట సభలోకి పంపిద్దామని అన్నారు. 15 ఏండ్ల అధ్యా పక జీవితాన్ని సిపిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ముందుకు వస్తున్న వెంకటస్వామిని 1వ ప్రాధాన్యత ఓటుతో గెలిపించుకోవాలన్నారు. మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సీపీఎస్ విధానంపై ప్రభుత్వానికి తెలియజేసే రెఫరండమ్ ఎన్నికలుగా మారనున్నాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకట స్వామి మాట్లాడుతూ... సీపీఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం, ఉపాధ్యాయ, గురుకుల, మోడల్ స్కూల్ ,అధ్యాపక సమస్యల పరిష్కర దిశగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మొన్నటికి మొన్న ఎన్పీఎస్ విధానంలో రిటైర్ అయిన హైకోర్టు జడ్జి విశ్రాంతి న్యాయమూర్తులకు కేవలం రూ.6వేల నుంచి రూ.15వేల పెన్షన్ అందుతుందని, సుప్రీంకోర్టు దిగ్భ్రాంతి పోయేలా ఈ నూతన పెన్షన్ విధానం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ జీవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి , బుచ్చన్న, జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ ,రవీందర్ రెడ్డి, అఫ్జల్, కొండా శ్రీనివాస్, లక్ష్మణమూర్తి, దిల్షాన్, రవికాంత్, నాగముని, లక్ష్మికాంత్, తోటావిక్రమ్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

అమిత్‌షాను మంత్రి పదవి తొలగించాలి

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పార్లమెంట్లో అమిత్‌షా బీఆర్ఎస్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఓట్లప్పుడు అంబేద్కర్ పేరు చెప్పి ఓట్లు అడుక్కొని.. గద్దెపై కూర్చున్నాక అంబేద్కర్ పేరు తలుచుకోవడం కూడా నేరంగా భావిస్తున్న అమిత్‌షాకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభానుజిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బస్కప్రాణి అచ్యుత్, మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, కత్తి సుధీర్, వీర సుధాకర్, గొడుగు వినయ్‌కుమార్, డోలి సాగర్, యువజన నాయకులు యుగేందర్, పోలేపల్లి నగేష్, అనిల్ నితిన్, దాసరి కార్తీక్ యువరాజ్ యాదవ్ ,మంద రాజు, మణికంఠ, కృష్ణ, పాల్గొన్నారు.

అమిత్‌షాను క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే క్యాబినెట్ నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మెల్యే జీఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని, విలువలను మంటగల్పుతున్నారని ఎంపీలు అడగడంతో, కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్.. అంబేద్కర్ అంటూ పదేపదే ప్రస్తావించడం బదులు, గుళ్లో ఉన్న దేవుణ్ణి తలుచుకుంటే స్వర్గం ప్రాప్తిస్తుందని అమిత్‌షా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. అమిత్‌షా చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అమిత్‌షా మాటలను ప్రధానమంత్రి సమర్థించుకునే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, నాయకులు చిందం రవి, మార్కండేయ,కష్ణమూర్తి, రవిపాల్, భాస్కర్, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి



కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డా.బీ ఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య, సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కుమారస్వామి, చిదురు తిరుపతి మాల మహానాడు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దబ్బేటనరసయ్య, మాసాని యాకూబ్, దబ్బేట చిరంజీవి, సామాజిక కార్యకర్తలు గడ్డం ఉదయ్, జిల్లా అనిల్, బిఆర్ఎస్. మండల ఉపాధ్యక్షుడు జంగిలి యాకయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ముప్పిడి చంద్రమౌళి, చెన్నా మల్ల నరసయ్య, హర్షం యాకయ్య, బొట్ల శ్రీధర్, రాపాక శీను, బర్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌ను షా బర్తరఫ్ చేయాలి

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

నవతెలంగాణ-ఆత్మకూరు



పార్లమెంటు సమావేశాలలో అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేసి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ డిమాండ్ చేశారు. నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభాను చిబ్ అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా అధ్యక్షుని సూచనల మేరకు ఆదివారం ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో గూడెప్పాడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, బీజేపీ,అమిత్‌షాకు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ దేశానికి హోం మంత్రిగా వున్న అమిత్‌షా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమేనని అన్నారు. అమిత్‌షాకు భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేదని మరోసారి రుజువైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారత రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పై గౌరవం ఉంటే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరప్ చేసి,దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పించి రాజ్యాంగం పట్ల గౌరవం చాటుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు శీలం నరేష్, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజ్ కుమార్,గ్రామ యూత్ అధ్యక్షులు కుక్కల రమేష్, శ్రీశైలం, మండల యూత్ నాయకులు సయ్యద్ కరీం, దూరిశెట్టి శ్రవణ్,రాజు,రాజేష్ యూత్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాల లొల్లి

రైతు వేదిక ముందే కాంగ్రెస్ నాయకుల వాదోపవాదాలు

ఎకరంలోపు రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలన్న మాజీ ఎంపీటీసీ

తనకు సమాచారం లేకుండా ఎలా పేర్లు ఇస్తారని ఆగ్రహం

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద మండలంలోని 24 గ్రామాలకు 20వరి ధాన్యం సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టింది. ఈ కార్యక్రమం ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి క్యాతం గంగా జమున అధ్యక్షతన జరగగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని సబ్సిడీ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి వెళ్లారు.ఈ కార్యక్రమం పూర్తయి అందరూ వెళ్తుండగానే రైతు వేదిక ముందు పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, పరకాల ఏఎంసీ డైరెక్టర్ వైద్యుల వెంకటరాజిరెడ్డితో వాగ్వివాదానికి దిగారు. సబ్సిడీ విత్తనాల రైతుల జాబితా ఎవరు తయారు చేశారని, ఎంపీటీసీ నైనా తనకు సమాచారం లేకుండానే ఎలా తయారు చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ మండల శాఖ ఆదేశాల మేరకే ఎస్సీ వర్గానికి చెందిన దుబాసి నీలా కృష్ణమూర్తికి, ఓసి సామాజిక వర్గానికి చెందిన చిట్టిరెడ్డి జంగారెడ్డికి, బీసీ వర్గం నుండి మరొకరికి ఇచ్చినట్లు తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న రైతులకు మాత్రమే సబ్సిడీ విత్తనాలకు అధికారుల ఆదేశాల మేరకు ఎంపిక చేసామని అన్నారు. ఎకరం లోపు ఉన్న నిరుపేద రైతులకు చెల్లిస్తే బాగుంటుందని, తనకు కూడా అవసరం లేదని మాజీ ఎంపీటీసీ ఐలయ్య ప్రశ్నించారు. సుమారు పావుగంట సేపు ఇరువర్గాల మధ్య వాడివేడిగా వాదోపవాదాలు కొనసాగాయి. ఒక దశలో 15కిలోల వరిధాన్యం విత్తనం బస్తాకు రూ.600 విలువ ఉంటుందని, దానికోసం చర్చలు అవసరమా అని కాంగ్రెస్ నాయకులే చర్చించుకోవడం గమనార్హం. కాంగ్రెస్ మండల శాఖ ఇచ్చిన జాబితా ఆధారంగా సబ్సిడీ వరి ధాన్యం విత్తనాలను వ్యవసాయ అధికారులు రైతులకు పంపిణీ చేశారు.

అమిత్‌షాకు కేంద్ర హోం మంత్రిగా కొనసాగే అర్హత లేదు

దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి రాజారపు రత్నం

నవతెలంగాణ-ధర్మసాగర్



పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హో మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమాన పరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని, అమిత్‌షాకు కేంద్ర హెూంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని ధర్మసాగర్ మండలం దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి రాజారపు రత్నం అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. భారత పార్లమెంట్ చరిత్రలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా మాట్లాడటం హేయమైన చర్య అని, బీజేపీ తన మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్‌సాక్షిగా బయట పెట్టిందన్నారు. జెమిలి ఎన్నికల కొత్త ఏజెండాను దేశ ప్రజల ముందుకు తీసుకురావడం అవినీతిపరులను కాపాడడం కోసం దేశ ప్రజలను మరింత దారిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జెమిలి ఎన్నికలని అన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వథా చేయడం సరైనది కాదని వారు హితో పలికారు. అమిత్‌షా వాక్యాలు అంబేద్కర్‌పై చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అన్నగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యల మీద చర్చించకుండా వ్యక్తిగత దూషణను చేసుకుంటూ విలువైన సమావేశాలను వధా చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి పెద్ద పెండ్యాల గ్రామ శాఖ కార్యదర్శి రాజారపు దేవన్న, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గోకుల రాజయ్య, పెద్ద పెండ్యాల దళిత నాయకులు కలకోటి సాంబయ్య, కొత్తపల్లి బిక్షపతి, జిట్ట కుమార్, రాజారపు చింటు, కొలుగూరి బాబు, శీను, రాజన్, బాబు, ఆరోగ్యం, సురేష్, అగస్టిన్, బన్నీ, జీవన్, అన్వేష్, గట్టయ్య, ప్రకాశం, ఎల్లయ్య, ఇంద్రయ్య నాయకులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ కాశిబుగ్గ



వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తత్తరి లక్ష్మణ్‌ను ఆదివారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ పోలా నటరాజ్‌లతో మాట్లాడి లక్ష్మణ్‌కు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరంటాల రాజు, ఏకాంబరం, రఘు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మహబూబాబాద్
సోమవారం | డిసెంబర్ 23 2024 | www.navatelangana.com

జిరాక్స్ అండ్ బుక్ స్టాల్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా బానోతు శంకర్‌నాయక్ ఏకగ్రీవం

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జిరాక్స్ అండ్ బుక్ స్టాల్ ఓనర్స్ అసోసియేషన్ మరిపెడ మండల అధ్యక్షులుగా బానోతు శంకర్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని జరిగిన సర్వసభ్య సమావేశములో మరిపెడ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోతు శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వంగూరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య శ్రీనివాస్‌నాయక్, కోశాధికారిగా ఓదెల కిరణ్‌రాజ్, సహాయ కార్యదర్శిగా అయినాల రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వి.మహేష్, ఎ.సోమిరెడ్డి, ఎదులాపురం ప్రవీణ్‌లు నియమితులయ్యారు. మరి కొంతమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు.



చిన్నారులకు ఎర్రబెల్లి, అరూరి ఆశీర్వాదం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు-సౌజన్య దంపతుల కూతురు చిన్నారి హంశురావు చిన్నారి నూతన వస్త్ర పుష్ప అలంకరణ, శ్రీయాన్‌రావు ధోతి కట్టు కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహా దండోరాను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న



నవతెలంగాణ -మరిపెడ

ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేవాలని కోరుతూ జనవరి 27న హైదరాబాద్‌లో తలపెట్టనున్న వెయ్యి గొంతులు, లక్ష డప్పులతో మాదిగల మహా దండోరాను విజయవంతం చేయాలని మరిపెడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఐనాల వెంకన్న కోరారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు జరగకుండా నయా మనువాదులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 30 ఏళ్లుగా జరుగుతున్న మన ఉద్యమంలో నేడు మన లక్ష్యాసాధన దిశగా జాతి కళాకారులు, నాయకులు ముందుకు వచ్చి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొవాలన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న డప్పులతో హైదరాబాద్ దద్దరిల్లేలా లక్ష డప్పులతో తరలివచ్చి మాదిగల మహాడండోరాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు కాంచనపల్లి దయాకర్. దూడపాక వెంకన్న, కొండ్రు పరశురాములు, సునీల్, వీరన్న, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన నిందితుల అరెస్ట్..

నవతెలంగాణ-మహబూబాబాద్

గత రెండు సంవత్సరాల నుండి పోలీస్ వారికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ తెలిపారు. సీఐ కథనం ప్రకారం, తెలంగాణ ట్రాన్స్‌కో డిపార్టుమెంట్లలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితులను మభ్యపెట్టి వారినుండి నుండి రూ.కోటి 76 లక్షలు వసూలు చేసి, ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చిన నిందితులు కురవి మండలం మొగిలిచర్లకు చెందిన ఇరుకులపాటి నాగేశ్వరరావు, హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన మండల సహోదర్‌రెడ్డి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి పదవ వర్ధంతి

నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) 10వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, యన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాక వెంకటస్వామి కుమారులు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, మనుమడు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి



నివాళ్లర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన 10వ వర్ధంతి సంస్కరణ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాక వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం అందించిన త్యాగాలు, నాయకత్వం ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి అన్నారు. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల వెంకటస్వామి అని పేరుగాంచి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమంగా వారి అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ తనదైన శైలిలో పేద ప్రజలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లిన గొప్ప మహనీయుడు కాక వెంకటస్వామి అని కొనియాడారు.



ప్రభుత్వ పాఠశాలకు రూ.పదివేల ఆర్థికసాయం

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచిలో పనిచేసిన గుడిబోయిన జగన్నాథం జయంతి సందర్భంగా వారి కుమారులు మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కంకర బోర్డ్ పాఠశాల అభివృద్ధి కోసం రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కోటియాకు నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో జగన్నాథం కుమారులు గుడిబోన ప్రసాదరావు, గోపికృష్ణ, మాధవరావులు పాల్గొని మాట్లాడారు. రాము ఓనమాలు నేర్చుకున్న పాఠశాల కంకర బోర్డు హైస్కూల్‌లో వారి నాన్న జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధి రంగులు వేయడానికి రూ.పదివేలను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్యా నాయక్ ఉపాధ్యాయులు మల్లికార్జున్, ఉషారాణి, భిక్షపతి, తిరుమలయ్య, ప్రసాద్, రమ ,సోమయ్య వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్, మాధవి, ఫాతిమా, ఉమాదేవి, నరేందర్‌లు పాల్గొన్నారు.

నిరుపేదల అండగా చెగువేరా ఫౌండేషన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎలాంటి ఆధారం లేకుండా నిశ్చల స్థితిలో ఒంటరిగా జీవనం సాగిస్తున్న నిరుపేదలకు చేగువేరా భూపతి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల చందు అన్నారు ఆదివారం చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మి పురం (బి)గ్రామంలోనీ నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. ఈసందర్భంగా చందు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేకమంది వృద్దులకు, వికలాంగులకు, పేదలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నామన్నారు.





గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో ఆదివారం ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్, రామా నుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతంగౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రపంచంలో మేటి గణిత మేధావిగా గుర్తింపు పొందిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డ్ శనగపురంలో ఆదివారం క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా పేదలకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న స్థానిక వార్డు కౌన్సిలర్ హరిసింగ్, చర్చి పాస్టర్‌లు పాల్గొన్నారు.



క్రిస్మస్ సందర్భంగా బియ్యం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని సింగారం గ్రామంలోని ఏసుక్రీస్తు కల్వారి జయం మందిరంకు సెమీ క్రిస్మస్ సందర్భంగా ఆదివారం 25 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సపావత్ రాందాస్‌నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగావత్ రవి, చాట్ల వెంకన్న, చెరుకుపల్లి రవి, గంగవత్ రాంకీ, కొండ్ర వెంకన్న, అఫ్జల్, రాములు, సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ డే



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా మ్యాథమెటిక్స్ డేగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కుమారస్వామి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామానుజన్ గురించి, ఆయన చేసిన సేవల గురించి తెలియజేశారు. అనంతరం కళాశాల మ్యాస్ లెక్చరర్ రాజును అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.